Published by Telangana
TS-25-0034017
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్
సంపుటి : 01 సంచిక : 190 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 03-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు..
## రూ.10 లక్షల జరిమానా



**బెంగళూరు :** ఇంట్లో పని మనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ 34 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం ఈ శిక్ష ఖరారు చేసింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే .. రేవణ్ణను శుక్రవారం దోషిగా తేల్చగా, తాజాగా శనివారం ఈ శిక్షతోపాటు రూ.10 లక్షల జరిమానా ప్రకటించారు. అంతకు ముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మిగితా 2లో

### మంత్రి సురేఖాకు నాంపల్లి కోర్టు షాక్..
## కేసు నమోదు చేయాలని ఆదేశం



**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖా నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కెటిఆర్ తరుపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి.. మంత్రికి నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని.. అక్కినేని నాగచైతన్య-సమంత విడిపోవడానికి కెటిఆరే కారణం అంటూ సురేఖ సంచలన ఆరోపణలు చేశారు.

## ఉప ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి: కెసిఆర్



**హైదరాబాద్ :** పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం అని, ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్రావు పార్టీ శ్రేణలకు దిశానిర్ధేశం చేశారు. శనివారం ఎర్రవెల్లిలోని నివాసంలో కెసిఆర్ పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా కృషి చేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఎపి సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్ మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని కెసిఆర్ పేర్కొన్నారు.

# మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం

**ఢిల్లీ :** స్వాతంత్ర్య సాధన కోసమే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంగ్లేయులను దేశం నుంచి పారద్రోలి దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ప్రశంసించారు. ఢిల్లీలోజరుగుతున్న కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రెండు చెంప దెబ్బలు కొట్టయినా వక్ర మార్గంలో ఉన్న నేతలను దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్, జెడి, బిజెపి, ఆర్జెడి, టిఎంసి, డిఎంకె, అన్నాడిఎంకెతో ఏ పార్టీ అయినా స్వాత్రంత్యం తరువాతే వచ్చాయని తెలియజేశారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో ఓడితే ఇంట్లో కూర్చుంటాయని, ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు.



- మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్ ప్రయత్నించారు కానీ: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య
- బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి

సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శలు చేస్తున్నారని, 140 ఏళ్ల క్రితమే ప్రజల స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ కదం తొక్కిందన్నారు. ఆంగ్లేయులను ఓడించి దేశ స్వాతంత్ర్యానికి కాంగ్రెస్ కృషి చేసిందని తెలియజేశారు. దేశం నుంచి తీవ్రవాదులను పారద్రోలేందుకు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కృషి చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశం కోసం మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అమరులయ్యారని ప్రశంసించారు. యుపిఎ 1 సమయంలో సోనియా గాంధీని ప్రధాని కావాలని అందరూ కోరారని, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారన్నారు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి మిగితా 2లో



## మూడో స్థానానికి భారత్ పరుగులు

- బలమైన ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భావం
- స్వదేశీ ఉత్పత్తుల విప్లవానికి నడుం బిగించాలి అన్ని రాజకీయ
- పార్టీలు విభేదాలను విస్మరించి సహకరించాలి భారత్‌ది డెడ్
- ఎకానమీ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోడీ విసుర్లు

**వారణాసి :** దేశ ప్రజానీకం స్వదేశీ స్ఫూర్తిని అవలంభించాలి. స్థానిక ఉత్పత్తుల కొనుగోళ్లతో వాటికి మద్దతు ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. తమ పార్లమెంటరీ నియోజక వర్గం వారణాసికి శనివారం వచ్చిన ప్రధాని ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో ఆర్థిక అనిశ్చితి, సంక్షోభం ఉన్న దశలో స్థానిక ఉత్పత్తులకు పెద్ద పీట వేయడం మన బాధ్యత , ఇదే దేశానికి నిజమైన సేవ అవుతుందని పిలుపు నిచ్చారు. అమెరికా అధ్యక్షులు భారత్ ఓ డెడ్ ఎకానమీ అని వ్యాఖ్యానించడం, పాతిక శాతం సుంకాల విధింపును మోడీ పరోక్షంగా ప్రస్తావించారు. స్వదేశీకి ప్రాధాన్యతతో ట్రంప్ సుంకాలకు తగు జవాబు ఇవ్వవచ్చునని తెలిపారు. ఆర్థిక పురోగతి అనేది పలు కీలక విషయాలపై ఆధార పడి ఉంటుంది. మనం మన స్థానిక తయారీ ఉత్పత్తులను ఆదరిం చడం ద్వారా మనకు మనమే ఆదరణీయ స్థానంలో నిలబెట్టుకున్న వారిమి అవుతామని మిగితా 2లో



## హస్తిన యాత్రలో అర్థశతకం

**హైదరాబాద్:** ఢిల్లీ యాత్రల్లో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ పూర్తి చే శారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అధికారంలో వచ్చిన 20 నెలల్లో 50 సార్లు ఢిల్లీకి పోయిన రే వంత్ రెడ్డితో రాష్ట్రానికి పైసా ప్రయోజనం కలగలేదని చెప్పారు. ఢిల్లీ బాసుల కాళ్ల ద గ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పె ట్టారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఫై ల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రా ష్ట్రా న్ని పాలిస్తున్న రేవంత్ రెడ్డి టూరిస్ట్ సిఎంగా దేశ చరిత్రలో మిగిలిపోతారని చె ప్పా రు. ఫ్లైట్ టికెట్‌లు బుక్ చేసుకోవడం, ఢిల్లీ కి అప్ అండ్ డౌన్ చేయడం, వచ్చేటప్పుడు ఖాళీ చేతులతో ఊపుకుంటూ రావ డం అనే మూడు పనులను సిఎం అయినప్పటి నుంచి రేవంత్ రెడ్డి పట్టుదల తో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలించే ముఖ్యమంత్రి కావాలి కానీ, ఢిల్లీకి విహార యాత్రలు చేసే మిగితా 2లో

## 42శాతం కాదు.. 32శాతమే



- బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ నయవంచన పెంచిన 42 శాతంలో 10శాతం ముస్లింలకే కేంద్రంపై బట్టకాల్చివేయడం సరికాదు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్
- అమలు చేయండి సిఎంకు ఎంపి ఈటల డిమాండ్
- 42శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలి : ఎంపి
- ఆర్. కృష్ణయ్య బిసి హక్కుల కోసం బిజెపి ఓబిసి మోర్చా ధర్నా

**హైదరాబాద్ :** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బిసిలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లను రెండేళ్లు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బలహీన వర్గాల రిజర్వేషన్ సమస్యను పరిష్కరించకుండా చేతకానితనంతో కేంద్ర ప్రభుత్వంపై బట్టకాల్చి వేసే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి, బిసిల హక్కులు కాపాడాలని కోరుతూ బిజెపి ఒబిసి మోర్చా ఆద్వర్యంలో మిగితా 2లో

## టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన మంత్రి బండి సంజయ్

2లో





## ఇండోనేషియాలో లెవోటోబి లకీ లకీ జ్వాలా విస్ఫోటనం

**ఇండోనేషియా :** ఇండోనేషియాలో అత్యంత చురుకైన అగ్ని పర్వతాలలో ఒకటైన మౌంట్ లెవోటోబి లకీ లకీ వరుసగా రెండో రోజు కూడా బద్ధలైంది. శనివారం తెల్లవారుజామున అగ్ని పర్వత పదార్థాలు, బూడిద ఆకాశంలోకి 18 కిమీ. వరకు వ్యాపించింది. అంతేకాదు అనేక గ్రామాలు శిథిలాలతో నిండిపోయాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. ఇండోనేషియా భూగర్భ శాస్త్ర సంస్థ పర్వత వాలుల నుండి ఐదు కిలోమీటర్ల మేరకు లావా ప్రవహిస్తున్న విషయాన్ని నమోదు చేసింది. డ్రోన్ల ద్వారా శిలాద్రవాన్ని(మాగ్మా), దాని కదలికను రికార్డు చేశారు. అంతేకాదు భూకంప మానిటర్లలో ప్రకంపనలు కూడా నమోదయ్యాయి. మారుమూల ద్వీపం ఫ్లోర్స్‌లోని 1584 మీటర్ల ఎత్తు ఉన్న అగ్నిపర్వతం మిగితా 2లో

# మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం

తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.
దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని కొందరు విమర్శిస్తున్నారని, కానీ 140 ఏళ్ల క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం మొదలుపెట్టిందని ఆయన అన్నారు. భారత్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తలుచుకుంటే 2009లోనే ప్రధానమంత్రి అయ్యేవారని ఆయన అన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ ఆయన రాజీపడలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# మూడో స్థానానికి భారత్ పరుగులు

ప్రధాని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తన సొంత ఆర్థిక ప్రాధాన్యతల పట్ల అత్యంత జాగరూకతతో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారుతున్న మన దేశం ఇప్పుడు మరింత బాధ్యతాయుతంగా స్పందించాల్సి ఉంటుందని చెప్పారు. అమెరికా నుంచి పాతిక శాతం సుంకాల విధింపు నేపథ్యంలో ప్రధాని మోడీ వారణాసి నుంచే మరోసారి స్వదేశీ నినాదాన్ని బలోపేతం చేశారు. తమ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలు ఖరారు చేసుకుని ఉన్నామని , రైతులు, చిన్న పరిశ్రమలు యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన ఈ క్రమంలో కీలకం అని తెలిపారు. లక్ష్యాల సాధనలో ప్రభుత్వం చేయాల్సినదంతా చేస్తోంది. అయితే పౌరులకు కూడా ఈ క్రమంలో వారి వారి బాధ్యతలు ఉంటాయని వివరించారు. మన ఆర్థిక పురోగతి వేగవంతానికి జాతీయ స్థాయిలో స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహ ఉద్యమం రూపొందాల్సిందే అని స్పష్టం చేశారు. ఇది కేవలం మోడీ మాటనే అనుకోవద్దు, ప్రతి పౌరుడు విధిగా దీనిని ఆచరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి నేత కూడా తమ శషభిషలను పక్కకు నెట్టి జాతీయ ప్రయోజనాల దిశలో కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.దేశంలోని వ్యాపార వర్గాలు, ప్రతి దుకాణదారు విధిగా స్వదేశీ సరుకునే విక్రయిస్తామని ప్రతిన వహించాలని కోరారు. ప్రపంచ ఆర్థిక ప్రమాద ఘంటికల నేపథ్యంలో ఈ విధమైన నిర్ణయం మనకు సరికొత్త మలుపుగా మారుతుందని తెలిపారు. వినియోగదారుడు విచక్షణాయుత రీతిలో వ్యవహరించాలి. ఏదైనా కొనేముందు ఆ వస్తువు భారతీయుడి తయారీనా అనేది తేల్చుకోవాల్సి ఉంది. మన ప్రజల చెమటతో రూపొందిందేనా అని పరిశీలించుకోవాలి, భారతీయ నైపుణ్యత ఇమిడి ఉందా? అనేది తేల్చుకుని మనం లోకల్ నినాద మంత్రం పాటించాల్సి ఉందన్నారు. ఇప్పుడు పెండ్లిళ్లు పండుగల సీజన్ ఆరంభమైంది. ఈ దశలో సాగే అత్యధిక కొనుగోళ్లు దేశీయ ఉత్పత్తుల కోణంలోనే సాగాల్సి ఉందన్నారు. మన ప్రతి పైసా మనకు చెందితేనే మనం ఆర్థికంగా బలోపేతం అవుతామన్నారు.

**సిందూర్ మహాదేవుడికి అంకితం**

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వారణాసి సభలో ఆపరేషన్ సిందూర్ విషయాన్ని ప్రస్తావించారు. శివుడి రుద్రరూప తాండవం ఈ చర్యకు స్ఫూర్తి అన్నారు. . భారతదేశంపై దాడికి సాహసించే వారిని సహించేది లేదని, వారు పాతాళ లోకంలో దాక్కున్నా వదిలేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ దేశ బలాన్ని ప్రపంచానికి చాటింది.
ఈ వీరోచిత సైనిక చర్యను ఇక్కడి మహాదేవుడికి జాతి తరఫున తాను అంకితం చేస్తున్నానని ప్రకటించారు. తమ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి పర్యటనకు వచ్చిన దశలో ఏర్పాటయిన బహిరంగ సభలో మాట్లాడారు. సైనికుల సాహస చర్యను ప్రతిపక్షాలు కించపరుస్తున్నాయి, కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు మన సైనిక బలగాల ధైర్యాన్ని, త్యాగాలను అవమానిస్తూ వచ్చింది. ఈ తంతుతోనే సాగుతోందని విమర్శించారు. పాకిస్థాన్ లోపలికి వెళ్లి మనం ఉగ్ర స్థావరాలను దెబ్బతీయడం ప్రతిపక్షాలకు కంటగింపు అయిందని మండిపడ్డారు. జాతి విజయాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. వారణాసికి వచ్చిన ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ హస్తకళలతో రూపొందిన అత్యంత ప్రామాణికమైన మూడు శివలింగాలను కానుకగా అందించారు. స్థానిక హస్తకళాకారులు ఈ ప్రతిమలను రూపొందించారని ఆయన వెల్లడించారు.

# ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు.. రూ.10 లక్షల జరిమానా

మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో బిగ్గరగా ఏడ్చాడు. తానేమీ తప్పు చేయలేదని, తాను రాజకీయాల్లో వేగంగా ఎదగడమే తాను చేసిన తప్పని సమర్థించుకున్నాడు. తాను బీఇ మెకానికల్ విద్యార్థినని, ఎప్పుడూ మెరిట్‌పై ప్యాసయ్యే వాడినని కోర్టుకు చెప్పుకున్నాడు. "అనేకమంది మహిళలపై తాను అత్యాచారం చేశానని వారు చెబుతున్నారు. ఆ మహిళలకు సంబంధించి ఎవరూ ముందుకు వచ్చి తమకు తాము ఫిర్యాదు చేయలేదు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆరు రోజులు ముందుగా వారు వచ్చారు. ప్రాసిక్యూషన్ వైపు వారిని తమ ప్రయోజనం కోసం ముందుకు తీసుకొచ్చి వారిచే ఫిర్యాదు చేయించారు" అని రేవణ్ణ కోర్టు ముందు వివరించాడు. ఈ కేసులో బాధితురాలు తన భర్తతోసహా ఎవరికీ ఫిర్యాదు చేయలేదు. కొన్ని వీడియోలు వైరల్ కావడంతో ఆమె ఫిర్యాదు చేసింది. " అని ఆరోపించాడు. కోర్టు తీర్పును తాను శిరసావహిస్తానని చెప్పాడు. " నాకు కుటుంబం ఉంది. ఇప్పటికి ఆరు నెలలుగా నా తల్లిని , తండ్రిని చూడలేదు. దయచేసి నాకు తక్కువ శిక్ష విధించండి. " అని కోర్టును వేడుకున్నాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తరువాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరం వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగర్‌కు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వల్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో 378(2) కె, 376(2)(ఎన్) 354ఎ,354 బి, 354 సి, తదితర వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. 2024 సెప్టెంబర్‌లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్ ) ఈ కేసు దర్యాప్తుపై 113 సాక్షాలతో 1632 పేజీల ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. దీంతో మొత్తం నాలుగు వేర్వేరు అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసుల విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా, తాజాగా శిక్ష ఖరారైంది. మాజీ ప్రధాని, జెడి(ఎస్)సంస్థాగత అధినేత హెచ్‌డి దేవెగౌడ మనుమడు ప్రజ్వల్ రేవణ్ణ. వీడియోలు అమర్చిన పెన్‌డ్రైవ్స్ రేవణ్ణ అత్యాచార సంఘటనలను బయటపెట్టాయి. ఈ కేసుకు సంబంధించి జర్మనీ నుంచి రేవణ్ణ బెంగళూరుకు గత ఏడాది మార్చి 31న చేరుకోగానే సిట్ అరెస్టు చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తిరిగి ఎంపీగా ఆయన గెలుపొందలేక పోయాడు.

# హస్తిన యాత్రలో అర్ధశతకం

టూరిస్ట్ సిఎం అవసరం లే దరి అ న్నారు. ముగ్గురు యజమానుల ముద్దుల బానిస అయిన రేవంత్ రెడ్డి తన మొదటి బాస్ రాహుల్ గాంధీకి నోట్ల కట్టల మూటలు మోస్తూ పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. రెండో యజమాని మోడీ కి సన్నిహితులైన వ్యాపారవేత్తలకు తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కేసుల నుంచి తప్పించుకుంటున్నారని, ఇక మన అన్నదాతల కడుపు కొట్టి తెలంగాణ జల సంపదను తన మూడో యజమాని చంద్రబాబుకు దోచి పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. తెలంగాణ సోయి లేని రేవంత్ రెడ్డి బానిస మనస్తత్వంతో త్యాగాల పునాదులపై పురుడు పోసుకున్న తెలంగాణ నిలువు దోపిడికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఢిల్లీ వెళ్లి ఏం సాధించారో శ్వేతపత్రం విడుదల చేయాలి**

ఢిల్లీ యాత్రలతో రాష్ట్రానికి సాధించింది ఏమిటో దమ్ముంటే రేవంత్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. 50 సార్లు ఢిల్లీ బాసుల గుమ్మం తొక్కిన రేవంత్ రెడ్డి, ఒక్క కొత్త ప్రాజెక్టుకు అనుమతులు కానీ, అదనంగా కేంద్రం నుంచి నిధులు తేవడం లేదంటే రాష్ట్రం కోసం ఓ ప్యాకేజీ అయినా సాధించారా..? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించే బనకచర్లతో మన వ్యవసాయ రంగం పెను సంక్షోభంలోకి కూరుకుపోతుందని యావత్ తెలంగాణ తల్లిడిల్లుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం గురువు చంద్రబాబుకు వ్యతిరేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడంతో సాగునీళ్లు రాక రైతన్నలు ఇబ్బందులు పడుతుంటే సిఎంకు సోయి లేదని మండిపడ్డారు. పండించిన పంటలకు మార్కెట్‌లోమద్దతు ధర లేక, పొలాల్లో చల్లడానికి యూరియా దొరక్క అన్నదాతలు అరిగోస పడుతుంటే రేవంత్ మాత్రం ఫోటో షూట్లు, వీడియోలు, విందు రాజకీయాలతో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదని, జాబ్ క్యాలెండర్ల జాడ లేదని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు.. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు.. గురుకులాల గోడు పట్టదు గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు ఆగడం లేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నారు. దిగుతున్నారని విమర్శించారు. 50 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టిన రేవంత్ రెడ్డి, తెలంగాణకు తెచ్చింది ఏమీ లేదని, శుష్కప్రియాలు..శూన్య హస్తాలే అని కెటిఆర్ పేర్కొన్నారు.

# 42 శాతం కాదు.. 32 శాతమే

శనివారం ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెబుతున్న 42శాతం రిజర్వేషన్లు బిసిలకు మే లు చేసేవి కావని, మతపరంగా, ఓట్లపరంగా రాజకీయా ల కోసం ముస్లింలకు మేలు చేస్తాయని చెప్పారు. స్థానిక సంస్థలలో 34శాతం కోటా బిసిలకు ఇచ్చిన రాష్ట్రం ఇద ని, వీటిని బిఆర్‌ఎస్ పాలకులు 23 శాతానికి కుదించార ని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ హయాంలో 12 శాతం మతపరమైన రిజర్వేషన్లు తేవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయని, మజ్లిస్ పార్టీ కనుసైగల్లో పనిచేసే నాటి సిఎం కెసిఆర్ శాసనసభలోనే ముస్లిం కోటాను ప్రకటించారని గుర్తు చేశారు.
హైదరాబాద్‌లోని 150 డివిజన్లలో 33 శాతం డివిజన్లను గతంలో బిసిలకు కేటాయించే పరిస్థితి ఉండేదనీ, కానీ కెసిఆర్ ఆ రిజర్వేషన్లను తగ్గించారని ఆ రోపించారు. అసలు బిసిల రిజర్వేషన్లు తగ్గాయా, లేక పెరిగాయా అనేది సిఎం రేవంత్ చెప్పాలన్నారు. ప్రస్తు తం ప్రభుత్వం చెబుతున్న 42 శాతం కోటాలో 10 శా తం ముస్లింలను తీసివేస్తే, బిసిలకు మిగిలేది 32 శాతమే కదా అన్న సందేహాన్ని వెలిబుచ్చారు. మీరు 42 శాతం రిజర్వేషన్ అని ఆడంబరంగా చెబుతున్నారు సరే, కానీ గతంలో బిసిలకు ఉన్న రిజర్వేషన్ల కంటే మీరు 2 శాతం తక్కువే ఇస్తున్నారనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. కాం గ్రెస్ చేసిన చట్టం బిసిలకు మేలు చేసేది కాకుండా నష్టం చేసేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల జ నాభా పెరిగిందని సర్వేలో చూపెట్టిన కాంగ్రెస్, బిసిల జ నాభా మాత్రం తగ్గించి చూపించారన్న కిషన్ రెడ్డి అసలు సర్వే సైతం సరిగ్గా జరగలేదని అన్నారు. కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా 42కు 42 శాతం రిజర్వేషన్లు బిసిలకే ఇవ్వాలని, ఇందులో నుంచి ముస్లింకు ఇస్తామంటే తాము ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు.
బిసిల కు న్యాయం జరగాలంటే కచ్చితంగా 42 శాతం వాటా వారికే ఇవ్వాలని, అలా కాకుండా దొడ్డిదారిలో మోసం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసే ప్రయత్నం సరికాదని, మీరు బిసిలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు ముందు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వరుసగా11 ఏండ్లపాటు ఒక బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదని, కేంద్రంలో 28మంది బిసిలను మంత్రులను చేశామన్న ఆయన.. కాంగ్రెస్ ఒక్కసారైనా బిసికి ప్రధానమంత్రిగా అవకాశం ఇచ్చిందా అని ప్రశ్నించారు. అనంతరం ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముం దు కామారెడ్డి వేదికగా చేసిన బిసి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. బిఆర్‌ఎస్ పాలనలో బిసి రిజర్వేషన్లు 23 శాతానికి పడిపోయినప్పుడు కాంగ్రెస్ పార్టీ నిమ్మకునీరెత్తినట్లు చూసింది తప్ప, రిజర్వేషన్ల కోసం పోరాటం చేయలేదన్నారు. బిసిల కళ్లలో కారం కొట్టేందుకు రేవంత్ రెడ్డి అబద్ధాలతో కాలం గడిపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల అంశంలో మొసలికన్నీళ్లు కారుస్తున్నారని, ఇప్పటికే సిఎం తన ఓటమిని అంగీకరించారని వ్యాఖ్యానించారు.
రేవంత్ సర్కారును నిలదీయగల సత్తా బిజెపికి మాత్రమే ఉందన్నారు. 2023 ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రైతు, యువ, మహిళా డిక్లరేషన్ల పేరిట 6 గ్యారంటీలు, 66 హామీలు ఇచ్చారని, ఆ సమయంలోనే బిజెపి తరఫున తాను ప్రశ్నించానని తెలిపారు. మాట ఇస్తే తప్పం, మడమ తిప్పం అనేది నిజంగా కాంగ్రెస్ సిద్ధాంతమే అయితే ఆరు నెలల్లో 42 శాతం బిసి కోటాతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈటల సవాల్ విసిరారు. రాజ్యసభ సభ్యుడు అర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బిసిలు మళ్ళీ మోసపోయామనే భావనలో ఉన్నారని వ్యాఖ్యానించారు.
కనీసం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేకపోతున్నారని, బిఆర్‌ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా ఈ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు.
బిసిలకు 42 శాతం రిజర్వేషన్లతో వెంటనే స్థానిక ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. బిసి యువతకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు లేవని, కల్లుగీత, మత్స్యకార, రజక ఫెడరేషన్లకు నిధులు ఇవ్వకపోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. పలువురు బిజెపి ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అదిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ధర్నాలో పాల్గొన్నారు.

# రోజూ కాఫీ, టీలకు బదులుగా దీన్ని ఒక కప్పు తాగితే.. ఎంతో మేలు జరుగుతుంది..!

వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

**ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి..** వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనంతోపాటు సల్ఫర్ సమ్మేళనాలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వెల్లుల్లి టీని తాగితే ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. వెల్లుల్లి టీని తాగడం వల్ల రక్త నాళాలపై పడే ఒత్తిడి తగ్గుతుంది. రక్త నాళాలు ప్రశాంతంగా మారుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ టీని సేవిస్తే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**జీర్ణ వ్యవస్థకు..** వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వెల్లుల్లి టీని తాగితే జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తాయి. వెల్లుల్లిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వెల్లుల్లిలో సహజసిద్ధమైన ఎక్స్‌పెక్టోరెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల వెల్లుల్లి టీని సేవిస్తే ఛాతి, గొంతు, ముక్కులో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది.

**షుగర్ ఉన్నవారికి..** వెల్లుల్లి టీని రోజూ సేవిస్తుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. వెల్లుల్లి టీని తాగడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. వెల్లుల్లి టీని తాగుతుంటే కిడ్నీలు, ఇతర అవయవాలు శుభ్రమవుతాయి. శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. అయితే వెల్లుల్లి ఆరోగ్యకరమే అయినప్పటికీ కొందరికి దీన్ని తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అలాగే అలర్జీలు ఉన్నవారు కూడా వెల్లుల్లికి దూరంగా ఉంటే మంచిది. ఈ విధంగా వెల్లుల్లి టీ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# టెస్లా కంపెనీకి ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా

ఎలాన్ మస్క్‌కు చెందిన దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టెస్లాకు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లాపై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థలో లోపం వల్లే ఆ ప్రమాదం జరిగినట్లు తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారుగా రూ.1996 కోట్లు) పరిహారం చెల్లించాలని టెస్లాను ఆదేశించింది. వివరాల్లోకి వెళితే ఫ్లోరిడాలోని కీ లార్గో ప్రాంతంలో 2019లో ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళు తూ అత్యాధునిక ఆటోపైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కిందపడిపోయింది. కారు ఆటోపైలట్ మోడ్‌లోనే ఉండడంతో అతను కిందికి వంగి మొబైల్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. అయితే కారు అదుపు తప్పి పక్కనే పార్క్ చేసి ఉన్న మరో కారును ఢీకొంది.ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో 22 ఏళ్ల యువతి అక్కడిక్కడే మృతి చెందగా,ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు ప్రకటించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థలో లోపం కూడా ఓ కారణమని గుర్తించిన న్యాయస్థానం ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లు టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశించింది. మిగతా మొత్తం కారు యజమాని చెల్లించాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అపీల్ చేయనున్నట్లు టెస్లా తెలిపింది.

# కుల్గాంలో ఇద్దరు ఉగ్రవాదులు హతం



**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో శనివారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని అధికారులు తెలిపారు. దక్షిణ కశ్మీర్ జిల్లాలోని అఖల్ వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు నిఘావర్గాల నుంచి సమాచారం అందడంతో భద్రతా దళాలు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత రాత్రిపూట ఈ దాడి ప్రారంభమైంది. ఇరువర్గాల మధ్య శుక్రవారం సాయంత్రం జరిగిన తొలి కాల్పుల తర్వాత, రాత్రికి ఆపరేషన్ నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.
'కార్డెన్'ను బలోపేతం చేశారు, అదనపు బలగాలను ఆ ప్రాంతానికి తరలించారు. కాల్పులు శనివారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని అధికారులు తెలిపారు. హతమైన ఉగ్రవాదుల గుర్తింపు, గ్రూప్ అనుబంధాన్ని ఇంకా నిర్ధారించాల్సి ఉందని, ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు తెలిపారు.

# ఇండోనేషియాలో లెవోటోబి లకీ లకీ జ్వాలా విస్ఫోటనం

లెవోటోబి లకీ లకీ జూన్ 18న విస్ఫోటనం చెందినప్పటి నుండి అత్యధిక హెచ్చరిక స్థాయిలో ఉంది. విస్ఫోటనాలు తరచూ జరుగుతుండడం వల్ల మినహాయింపు జోన్‌ను 7 కిమీ. వ్యాసార్థానికి రెట్టించారు. నవంబర్‌లోనే ఇండోనేషియా వేలది మందిని సురక్షిత ప్రదేశానికి తరలించేసింది. ఇండోనేషియా 28కోట్ల మంది జనాభా కలిగిన ద్వీప సమూహం. ఇది తరచూ భూకంపాలకు గురవుతుంటుంది. ఇండోనేషియాలో 120 అగ్నిపర్వతాలున్నాయి. పసిఫిక్ బేసిన్ చుట్టూ గుర్రపు నాడా ఆకారంలో భూకంప దోష రేఖలు%॰%'రింగ్ ఆఫ్ ఫైర్' వెంట ఉంది.

# టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్:** రైతును రారాజును చేయడమే ప్రధాని నరేందర మోడీ లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా, చొప్పదండిలో శనివారం నిర్వహించిన సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని అన్నారు.
దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోడీ సర్కార్‌కే దక్కిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల కారణంగా ఎరువుల ధరలు రెట్టింపు అయ్యాయని అన్నారు.
అయినా రైతులపై ఒక్క పైసా అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం అతి తక్కువ ధరకే ఎరువులను సరఫరా చేస్తోందని అన్నారు. ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున రైతులకు ఆదా అవుతోందని అన్నారు.
5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్‌కే 90 వేల రూపాయలు ఆదా అవుతోందని అన్నారు. మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో వడ్లు, గోధుమలు సహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసిందన్నారు. టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు.
దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోందని అన్నారు. ఢిల్లీలో చాలామంది ఎంపిలు ఇదే విషయంపై తనను అడుగుతున్నారని తెలిపారు.
రాబోయే రోజుల్లో పేదలను ఆదుకునేందుకు యత్నిస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సైకిళ్ల పంపిణీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలే కారణమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని, అందులో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, జిల్లా ఉన్నతాధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ బొడిగె శోభ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వారణాసి నుండి కిసాన్ ఉత్సవ్ దివస్‌లో చేసిన ప్రసంగాన్ని ఆయన ఆసక్తిగా తిలకించారు.

సత్యమేవ జయతే

ఆదివారం 03 ఆగస్టు 2025

## గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి.

### జీఓ నెంబర్ 51మల్టీ పర్పస్ విధానం రద్దు చెయ్యాలి.

### ఇన్సూరెన్స్ ప్రమాదంలో సౌకర్యం కల్పించాలి.

### పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

### .సీఐటీయూ.జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్..




. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. శనివారం నవాబ్ పేట మండల కేంద్రంలో మాణిక్ ప్రభు గుడి వద్ద తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నవాబ్ పేట్ మండలం మహాసభ బి శ్రీనివాస అధ్యక్షతన జరిగింది. ఈ మా సభకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో అనేక సంవత్సరాలుగా పనులు చేస్తున్న స్వీపర్సు ,డ్రైవర్సు,వాటర్ మెన్, బిల్ కలెక్టర్ల, అటెండర్లకు కనీస వేతనాలు 26000 వేలు అమలు చేయాలి. కానీ ఈ పాలకులు ఐదువేల నుండి 9500 వరకు మాత్రమే నెల జీతాలు ఇస్తున్నారు. కనీస వేతనాలు అమలు చేయడంలో ఈ పాలకులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఐదు సంవత్సరాలు ఉండిపోయే ఎమ్మెల్యేలకు లక్షలాది రూపాయల జీతం మరియు ప్రమాదంలో ఇన్సూరెన్స్ పెన్షన్ సౌకర్యం ఉన్నది. కాని గ్రామాలలో పనిచేస్తున్న వర్కర్లకు మాత్రం కనీసం వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.ఈ వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జీవో నెంబర్ 51 మల్టీపర్పస్ విధానం రద్దుచేసి, కనీస వేతనాలు అమలు చేసే విధంగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు చెప్పిన గైడ్లైన్స్ మొత్తం అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. లేనిచో ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరంతరం సిఐటియు యూనియన్ కార్మికుల కార్మికుల పక్షాన ఉండి పోరాటాలు చేస్తుందని అన్నారు. కార్మికుల చనిపోతే మట్టి ఖర్చులు 20000, ప్రమాద బీమా20 లక్షలు ఇవ్వాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. మండల మహాసభ అనంతరం మండల నూతన కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కే కుమార్, ప్రధాన కార్యదర్శిగా జంగయ్య, కోశాధికారిగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా అంజయ్య, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా శారద, మహేష్, కమిటీ సభ్యులుగా చన్ పాషా, కుమార్ లక్ష్మి అంజయ్య యాదమ్మ బుచ్చయ్య రాములు యేసు మానేయ మంజులు శివరాజు యాదమ్మ సత్యమ్మ లక్ష్మి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 100 కోట్ల వ్యయంతో దేవాలయ పునరాభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్..



**సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...**శనివారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ధార్మిక సలహాదారులు గోవింద్ హరిలతో కలిసి దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ కొడంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ... కొడంగల్ వెంకటేశ్వర దేవాలయాన్ని ఆగమశాస్త్రం ప్రకారం ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో తిరుపతి తరహాలో ఆగమ శాస్త్రం ప్రకారం దేవాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, కోనేరు అభివృద్ధి, ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు తదితర పనులను చేపట్టి త్వరలో పనులు పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులతో కలిసి దేవాలయ పునరాభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికి ఇండ్ల స్థలాలను కేటాయించిన లేఅవుట్ చేసిన ప్రాంతం, గోశాల, కోనేరును సందర్శించారు.పర్యటనలో భాగంగా వెంకటేశ్వర దేవాలయ సందర్శించుకున్న క్రమంలో వేద పండితులు ప్రిన్సిపల్ సెక్రెటరీ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా దేవాలయ నిర్మాణంతో పాటు వివిధ సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి వాస్తు శిల్పి సత్యనారాయణ మూర్తి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, దేవాలయ ఇ.ఓ.రాజెందర్ రెడ్డి లు పాల్గొన్నారు..

## కెసిఆర్ 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.మర్పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మరియు బంట్వారం మండల కేంద్రంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. ాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ...ఈరోజు రేషన్ కార్డులు అందుకుంటున్న లబ్ధిదారులందరికి నా శు భాకాంక్షలు.. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే పేదల సంక్షేమం కోసం. మొదటినుంచి పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయిదేళ్ళు నిరంతరం కొనసాగుతాయి. మీరు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దు. మన దేశంలో ప్రజలకు రేషన్ కార్డు అనేది ఒక ధైర్యం, సామాజిక భద్రత. కుటుంబానికి భూమి ఉంటే ఎంత ధైర్యంగా ఉంటారో, పేదలకు రేషన్ కార్డు ఉంటే కూడా అంత ధైర్యంగా ఉంటారు. సబ్సిడీ బియ్యం వస్తే పచ్చడో, కారమో వేసుకుని కడుపు నిండా అన్నం తింటారు. కానీ గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..

# జనహిత పాదయాత్ర కాదు జనహత పాదయాత్ర: వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు మెతుకు ఆనంద్...

. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...
గురువారం నాడు పరిగిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనహిత పాదయాత్ర పైన శనివారం వికారాబాద్ జిల్లా బి పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గారితో కలిసి పరిగి లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ...

రాష్ట్ర సాధన అనంతరం గడిచిన 10 సంవత్సరాలలో బి ఆర్ ఎస్ పాలనలో ప్రగతి పథంలో నడిచిన తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిచింది.

ఎన్నికల్లో 6 గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కాలం వెళ్ళదీస్తూ, ప్రజలను కొత్త నాటకాలతో మోసం చేస్తుంది అందులో ఈ పాదయాత్ర ఒకటి.పాదయాత్ర అంటే మాములు విషయమేం కాదు ఎన్నో అంశాలు ఇమిడి ఉంటాయి, పాదయాత్రకు అనుమతి అంత సులువేమీ కాదు, అలాంటిది చిటికెలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ గారి పాదయాత్రకు అనుమతి ఎలా దొరికింది.

మీనాక్షీ నటరాజన్ గారు నిరాడంబరమైన వ్యక్తి.. తన కోసం రైల్వే స్టేషన్‌కు ఎవరూ రావొద్దని, తన బ్యాగ్‌లు ఎవరూ మోయాల్సిన అవసరం లేదని, తన దృష్టిలో పడేందుకు నేతలెవ్వరూ ప్రయత్నాలు చేయొద్దని.. ముఖస్తుతి, ఆర్భాటాలు తన వద్ద పనిచేయవని గట్టిగా చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు మీనాక్షి నటరాజన్ గారి మధ్య విభేదాలకు ఈ పాదయాత్ర మరింత ఆజ్యం పోసింది. దీంతో పాదయాత్రను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రగా మార్చారు.

రాహుల్‌గాంధీ గారు తెలంగాణలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, మీరు వాటిని పరిష్కరించండి.

పరీక్షలు మావి పత్రాలు మీవి

కెసిఆర్ గారి హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చింది, ఎగ్జామ్స్



నిర్వహించింది, రిజల్ట్స్ విడుదల చేసింది మా బి ఆర్ ఎస్ ప్రభుత్వం.

ఎలాంటి ప్రక్రియ లేకుండా, చివర్లో పత్రాలు పంచితే అది మీ ప్రభుత్వం ఇచ్చినట్లు అవ్వదు.

కెసిఆర్ గారు ఇచ్చిన ఉద్యోగాలకు పత్రాలు ఇచ్చి క్రెడిట్ తీసుకోవడం కాదు, మీకు చేతనైతే మీరు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాల గురించి ఆలోచించండి.

ప్రస్తుతం రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదు కాబట్టే ఈ పాదయాత్రలు.కాంగ్రెస్ పార్టీ హైకమాండ్... మన రాష్ట్రం సీఎం డమ్మీ అని త్వరలో సీఎం ను మార్చే అవకాశం ఉందని సంకేతం ఇస్తున్నట్టుగా మీనాక్షి గారి పాదయాత్ర ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సైతం అనుకుంటున్నారు.

ఏదో సాధించామన్నట్టు తండోపతండాలుగా రోడ్డుపైకి వచ్చి, రోడ్డు మొత్తాన్ని ఆక్రమించి, జనాలను ఇబ్బంది పెట్టడం తప్పా.. ఏ ఒక్క రైతును గాని, మహిళలను గాని, వృద్ధులను గాని, విద్యార్థులను గాని, నిరుద్యోగులను గాని కలిసింది లేదు.

మీకు చేతనైతే గ్రామాల్లోకి వెళ్లి పాదయాత్ర నిర్వహించండి.

రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు మీరు చేసిన మోసాలకు గాను మీరు గ్రామాలలోకి ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తూ ఉన్నారు, పొరపాటున మీరు గ్రామాలలోకి వెళ్తే మీ వైఫల్యాలకు, మీరు చేసిన మోసలకు మిమల్ని తరిమి తరిమి కొడతారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీ నాయకులను తరిమి కొట్టి, మీ ప్రభుత్వానికి గుణపాఠాన్ని చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత.. -బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం.







సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశం మందిరంలోని అధికారులు ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల, షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఫ్లెక్సీని పాలాభిషేకం చేయడానికి తీసుకొచ్చిన కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో గందరగోళం నెలకొంది. పాలాభిషేకం చేయకుండా బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఫ్లెక్సీ ని తొలగించే ప్రయత్నం చేయగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారి ఇరువర్గాల పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు వ్యతిరేక నినాదాలు చేసుకున్నారు. అంతలోనే పోలీసులు జోక్యం చేసుకుని ఎలాంటి గొడవలు జరగకుండా నాయకులను చెదరగొట్టారు. అంతలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడి పోటో పెక్సీ కావాలని తొలగించే ప్రయత్నం చేయగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారి ఇరువర్గాల పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు వ్యతిరేక నినాదాలు చేసుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని ఎలాంటి గొడవలు జరగకుండా నాయకులను చెదరగొట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఫ్లెక్సీ కావాలని బీఆర్ఎస్ నాయకులు చించేసారని హత్నూర పోలీస్ లకు బీఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

# మళ్లీ లక్ష దాటనున్న బంగారం ధర..

: ప్రస్తుతం ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గినప్పటికీ రిటైల్ మార్కెట్లో తగ్గడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే బంగారం ధరలు ఆల్ టైం రికార్డు స్థాయిని తాకిన నేపథ్యంలో బంగారు ఆభరణాల ధరలు కూడా.. బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినా తులం ధర లక్ష రూపాయలకు చేరువలో ఉంది. శనివారం ఉదయం 6 గంటల సమయానికి తులంపై కేవలం పది రూపాయలు మేత్రమే తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. అదే వెండి ధర మాత్రం భారీగా తగ్గింది. గత రెండు రోజులో పోల్చుకుంటే 3 వేల రూపాయల వరకు తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా 12,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే హైదరాబాద్, కేరళ, చెన్నైలలో లక్షా 22 వేల వరకు ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,640 రూపాయల వద్ద ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10



గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,810 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,490 రూపాయల వద్ద ఉంది. అయితే ప్రస్తుతం ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గినప్పటికీ రిటైల్ మార్కెట్లో తగ్గడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

అయితే బంగారం ధరలు ఆల్ టైం రికార్డు స్థాయిని తాకిన నేపథ్యంలో బంగారు ఆభరణాల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పెరిగిన ధరలను చూస్తే.. 10 గ్రాముల గోల్డ్ చైన్ కొనుగోలు చేయాలంటే కనీసం లక్ష రూపాయల పైన ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే భవిష్యత్తులో బంగారం ధరలు ఎలా ఉంటాయి అన్న దానిపైన అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది అని చెప్పవచ్చు.

## స్మశాన వాటికలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే. టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.పరిగి పట్టణంలోని గంగపుత్ర స్మశాన వాటికలో గత కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న జనుముల.నరసయ్య (%ూ/శీ% బీమాప) తన మనవడితో కలిసి గంగపుత్ర స్మశాన వాటికలో నివాసం ఉంటున్నారు.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు నరసయ్యని పిలిపించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వెంటనే కలెక్టర్ గారితో మాట్లాడి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు.వారికి అవసరమైన అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు..

## శాస్త్రవేత్తల అపురూప సృష్టి.. మునగాకుతో ఆవుకు సూపర్ ఫుడ్.. కిలో రూ. 2 కే దాణా



మునగాకు మనుషులకు సంజీవని అని అంటారు. ఎందుకంటే 300 లకు పైగా వ్యాధులను నయం చేసే శక్తి ఈ మునగాకులో ఉందని పరిశోధనలలో తేలింది. అయితే ఇప్పుడు ఈ మునగాకుతో చేసే ఆహారం ఆవులకు కూడా సూపర్ అని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు మునగ ఆకులతో ఒక ఫార్ములాను తయారు చేశారు. దీనిని ఆవులకు తినిపించినప్పుడు అద్భుతమైన ఫలితం వచ్చింది.ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పశువులను ఆరోగ్యంగా ఉంచి.. పాల ఉత్పత్తిని అద్భుతంగా పెంచే దేశీ ఫార్ములాను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములా ప్రత్యేకత ఏమిటంటే ఖరీదైన సప్లిమెంట్ ఆధారంగా తయారు చేసింది కాదు. భారతీయులు అద్భుతమైన ఔషధగుణాలు ఉన్న మొక్క మునగ అని భావిస్తారో దానిని నుంచి తయారు చేశారు. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

మునగాకుతో చేసిన పొడిని పశువులు తినే ఆహారంలో చేర్చినప్పుడు ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాల ఉత్పత్తి 20 నుంచి 25 శాతం పెరిగింది. అలాగే ఆవుల శరీరంలో ప్రోటీన్, జింక్, ఫైబర్ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల కనిపించిందని చెప్పారు. ఈ స్వదేశీ ఫార్ముల అతిపెద్ద లక్షణం దీని ధర. మన దేశంలో సాధారణంగా పశువుల దాణా కిలోకు 10 నుంచి 15 రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఇప్పుడు ఈ మునగ ఆకుతో పశువులకు దాణా కిలోకు కేవలం 2 రూపాయల ఖర్చుతోనే తయారు చేయవచ్చు. ఇలా ఖర్చు తక్కువ కావడం వలన పాల ఉత్పత్తిదారులకు లాభదాయకంగా ఉండటమే కాదు..ఆర్థికంగా కూడా చాలా ప్రయోజనకంరంగా ఉంటుంది.మునగాకుని ఇప్పటివరకు ఆకు కూరలు లేదా ఔషధంగా మాత్రమే భావించేవారు. అయితే ఇక నుంచి ఇది పశుగ్రాసానికి సూపర్‌ఫుడ్‌గా మారింది. శాస్త్రవేత్తల ప్రకారం దీని ఆకులలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం, పాలు, గుడ్ల కంటే ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ ఉన్నాయి. ఈ మునగాకులో దాదాపు 21.53 శాతం ముడి ప్రోటీన్, 24.07 శాతం యాసిడ్ డిటర్జెంట్ ఫైబర్ మరియు 17.55 శాతం న్యూట్రల్ డిటర్జెంట్ ఫైబర్ ఉన్నాయి. దీనికి ఉన్న మరొక గొప్ప గుణం ఏమిటంటే.. ఈ మునగ చెట్టు కరువు పరిస్థితులలో కూడా సులభంగా పెరుగుతుంది. తక్కువ నీరు ఉన్న భూమిలో కూడా ఈ మొక్కను పెంచవచ్చు.కోసిన వెంటనే ఆకులు పెరగడం మొదలు మునగ చెట్లను 50-50 లేదా 30-30 సెం.మీ దూరంలో నాటితే.. తక్కువ సమయంలోనే సమృద్ధిగా ఆకులు దిగుబడి వస్తుందని, ఎండిన తర్వాత ఆ ఆకులను ఆహారంగా మార్చవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బుందేల్‌ఖండ్ ఆర్థిక వ్యవస్థలో పాల ఆధారిత మార్పు తీసుకురావడానికి ఈ ఆవిష్కరణను ఆచరణలో పెట్టమని ఇప్పుడు శాస్త్రవేత్తలు పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తున్నారు. ఝాన్సీ నుంచి ప్రారంభమైన ఈ ప్రయోగం ఇప్పుడు మొత్తం దేశానికి కొత్త ఆశాకిరణంగా ఉద్భవిస్తోంది.

## త్వరలోనే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో చికిత్స ప్రారంభం! ఎయిమ్స్, టాటా క్యాన్సర్ సహకారంతో..

పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆయుర్వేదం, ఆధునిక వైద్యాల సమన్వయాన్ని లక్ష్యంగా చేసుకుని గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. 300 మందికి పైగా నిపుణులు పాల్గొని, ఆధారాల ఆధారిత వైద్యం, సమగ్ర వైద్యంపై చర్చించారు.పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ఏకీకరణ, సమన్వయం లక్ష్యంతో ప్రపంచ వేదికను అందించడానికి ఈ సమావేశం నిర్వహించారు. 16 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 విద్యా సంస్థల నుండి 300 మందికి పైగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఉన్నత వైద్య, విద్యా సంస్థల నుండి వైద్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఆరోగ్య సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పూజ్య స్వామి రామ్‌దేవ్ మహారాజ్ పెద్ద ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, త్వరలో పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో %ూ××మీ%, టాటా క్యాన్సర్ హాస్పిటల్, సర్ గంగా రామ్ హాస్పిటల్ సహకారంతో ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రపంచ స్థాయి చికిత్సను తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు ఆయన అన్నారు. ప్రారంభ సెషన్‌లో యోగా రిషి స్వామి రామ్‌దేవ్, పతంజలి విశ్వవిద్యాలయం, ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాల్‌కృష్ణ వైస్ ఛాన్సలర్ ఆయుర్వేద అవతారన్, ఇంటిగ్రేటెడ్ పతి, సదస్సు, సారాంశ బుక్‌లెట్‌తో సహా అతిథులు మూడు ముఖ్యమైన పుస్తకాలను కూడా విడుదల చేశారు.ఈ సందర్భంగా విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్, పతంజలి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బాల్‌కృష్ణ నుండి డాక్టర్ శ్రేయ, డాక్టర్ రాధిక, డాక్టర్ ముఖేష్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధారాల ఆధారిత వైద్యంతో పాటు ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వైద్య శాస్త్రం డబ్బు సంపాదించడానికి కాదు, ప్రజా సంక్షేమం కోసం ఉండాలని స్వామి రామ్‌దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 9 వైద్య విధానాల గురించి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, ఆయుర్వేదం దాని సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిందని, ఇతర వ్యవస్థలు వాటి నిర్దిష్ట ప్రదేశాలు లేదా సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందాయని అన్నారు. మహర్షి చరక్, ఆచార్య సుశ్రుత కాలం గురించి శాస్త్రీయ ఆధారాలు, భౌగోళిక, పర్యావరణ ఆధారాలను కూడా ఆయన వివరంగా వివరించారు.

## గంజాయి సాగు చేసేవారికి,రవాణా చేసే వారికి నాగలిగిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణ హెచ్చరిక









సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్‌నాగలిగిద్ద మండల ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గంజాయి నీ సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరికైనా అమ్మిన లేదా ఎవరి దగ్గరైనా కొన్న కేసు నమోదు చేసి జైలు కు పంపించడం జరుగుతోంది అంతేకాకుండా ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత పథకాలు రద్దు చేయబడును మరియు రైతు బంధు, కరెంట్ కనెక్షన్, పంట బీమా లాంటి అన్ని గవర్నమెంట్ పథకాలు నిలిపివేయబడును మరియు వారి పై ప్రత్యేక నిఘా ఉంచబడును , ఎవరైనా పత్తి చేనులో గానీ , కంది చేను లో గానీ అంతర్ పంట గా గంజాయి సాగుచేసిన ఎవరికన్నా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాగలరని మరియు వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడితాయని అని నాగలగిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణ తెలియజేశారు , శనివారం కుబ నాయక్ తండ, ఇరాక్ పల్లి, మేఘ నాయక్ తండ గ్రామంలో సందర్శించి మరియు వాహన తనిఖీలు చేసిన సందర్భంగా పైన తెలిపిన సమాచారన్ని సూచించడం జరిగింది. సమాచారం ఇవ్వవలసిన నంబర్లు :

సిఐ నారాయణఖేడ్: 8712656733

ఎస్సై నాగలిగిద్ద : 8712656762

## శిశు మందిర్ లో పూర్వ విద్యార్థుల(2003-04) ఆత్మీయ సమ్మేళనం..






సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ నారాయణఖేల్లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2003 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులు రెండు లక్షల విలువైన సీసీ కెమెరాలను మరియు ఎలక్ట్రిక్ బెల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి విద్యాబుద్ధులు నేర్పించిన పూర్వ ఆచార్యులకు మాతాజీలకు సన్మానం చేశారు. ఇందుకుగాను పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రబంధకారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వచార్యులు , పూర్వ విద్యార్థులు, పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గుడ్‌న్యూస్.. మీ వాహనంపై చలాన్లు ఉన్నాయా? సగం డబ్బులు మాఫీ!

ప్రభుత్వం సామాన్యులకు చాలా సులభమైన, ఉపశమనం కలిగించే మార్గాన్ని అందిస్తోంది. అదే లోక్ అదాలత్. ఇలాంటి సమస్యలు, కేసులను సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశారు. లోక్ అదాలత్ అనేది ప్రజల కోర్టు. ఇది కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే..




చాలా మంది ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తుంటారు. పోలీసులు ఎంత కఠినమైన నిబంధనలు పెట్టినా.. రూల్స్ తుంగలో తొక్కుతుంటారు. అలాంటి వారిపై ట్రాఫిక్ పోలీసులు కటినంగా వ్యవహరిస్తుంటారు. సాధారణంగా చాలా మంది హెల్మెట్ ధరించరు. అలాగే త్రిబుల్ రైడింగ్ కూడా చేస్తుంటారు. దీంతో పోలీసులు వారికి చలానాలు విధిస్తుంటారు. అలాగే నో పర్కింగ్ ప్రాంతాల్లో కూడా పార్క్ చేయడం వల్ల పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా ఎన్ని పెనాల్టీ ఛార్జీలు ఉన్నా చెల్లించకుండా అలాగే ఉంటారు. అలాంటి వారి కోసం పెనాల్టీ ఛార్జీలను తగ్గించుకునేందుకు ఓ అవకాశం ఉంటుంది. అందులో దాదాపు 50 శాతం వరకు డిస్కౌంట్‌తో చలానాలు చెల్లించవచ్చు. అయితే గతంలో తెలంగాణలో భారీగా చలాన్లు నమోదు అయిన నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు 50 శాతం డిస్కౌంట్‌తో చెల్లించేందుకు అవకాశం ఉంటుంది.ప్రభుత్వం సామాన్యులకు చాలా సులభమైన, ఉపశమనం కలిగించే మార్గాన్ని అందిస్తోంది. అదే లోక్ అదాలత్. ఇలాంటి సమస్యలు, కేసులను సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశారు. లోక్ అదాలత్ అనేది ప్రజల కోర్టు. ఇది కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే ఒక వేదిక. దీనిని "ప్రజా న్యాయస్థానం" అని కూడా అంటారు. సాధారణంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న లేదా న్యాయస్థానంలో దావా వేయడానికి ముందు దశలో ఉన్న కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు. ఇది దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఉంటుంది.మీరు మీ చలాన్ పూర్తి మొత్తాన్ని చెల్లించకుండా సగం మాత్రమే చెల్లించేందుకు వెసులుబాటు ఉంటుంది. అంటే మీపై భారీ పెనాల్టీ ఛార్జీలు ఉంటే అందులో సగం మాఫీ అవుతాయి. దీని సహాయంతో మీరు చలాన్ భారం నుండి కూడా బయటపడవచ్చు.

మొదట తలెత్తే ప్రశ్న ఏమిటంటే ఈ లోక్ అదాలత్ ఎప్పుడు జరుగుతుంది అని. లోక్ అదాలత్ సంవత్సరానికి నాలుగు సార్లు జరుగుతుంది. అందువల్ల మీరు మీ నగరం లేదా రాష్ట్రం న్యాయ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా లేదా మీ స్థానిక కోర్టును సంప్రదించడం ద్వారా తదుపరి లోక్ అదాలత్ తేదీ గురించి సమాచారాన్ని పొందవచ్చు.

ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో తదుపరి లోక్ అదాలత్ సెప్టెంబర్ 13, 2025న రాష్ట్ర, జిల్లా స్థాయిలో జరుగుతుంది. ఈ లోక్ అదాలత్ తేదీలు రాష్ట్రాలను బట్టి వేర్వేరుగా ఉండవచ్చు. ఇందులో పరిష్కారం పొందాలంటే ముందుగా సమాచారం తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం మీరు 2 రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. దీనిలో మీకు అపాయింట్‌మెంట్ లభిస్తుంది. టోకెన్ నంబర్ కూడా జనరేట్ అవుతుంది. ఈ టోకెన్ నంబర్, అపాయింట్‌మెంట్ లెటర్, అవసరమైన పత్రాలతో మీరు సకాలంలో లోక్ అదాలత్‌కు చేరుకోవాలి.

### ఎలా దరఖాస్తు చేయాలి?

మీకు ఒకటి కంటే ఎక్కువ చలాన్లు ఉంటే, ముందుగా మీరు విడిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు లోక్ అదాలత్‌లో హాజరు కావాలి. అక్కడ మీరు మీ చలాన్‌ను మాఫీ చేసుకోవచ్చు.దీని తర్వాత మీ చలాన్ నంబర్, వాహన నంబర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ నంబర్‌ను నమోదు చేయండి. దీని తర్వాత క్యాప్చా కోడ్‌ను పూరించండి. మీ చలాన్ వివరాలు మీకు కనిపిస్తాయి. తర్వాత మీ చలాన్ ప్రింటవుట్ తీసుకొని షెడ్యూల్ చేసిన తేదీన లోక్ అదాలత్‌కు వెళ్లండి.

### ఏయే చలాన్లను మాఫీ చేయవచ్చు?

హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ ధరించకపోవడం, తప్పుగా పార్కింగ్ చేయడం వంటి పాత ట్రాఫిక్ చలాన్ కేసులను లోక్ అదాలత్‌లో విచారిస్తారు. కొన్ని సందర్భాల్లో మొత్తం జరిమానాను మాఫీ చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో 50 శాతం అంటే మీ చలాన్‌లో సగం మాఫీ కూడా అవుతుంది. అంటే ఇందులో మీ కేసు విచారణ బట్టి పరిష్కారం లభిస్తుంది.

## ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె







అశ్వరావుపేట మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఐదు రోజుల పాటు జరగనున్న ఆకాంక్ష మేళ జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా ఈరోజు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫిలెట్టింగ్ (చేప నుండి ముల్లు వేరు చేయుట)ఫిష్ మనుర్ (చేప ఎరువులు తయారీ)ఫిష్ స్టాక్ (చేప రసం తయారీ) సర్క్యులేటేడ్ అక్వాకల్చర్ సిస్టమ్ కార్యక్రమాలు గురించి ప్రదర్శన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్యక్రమాన్ని ఉద్దేశించి చేపల పెంపకం పై ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం అందించే రాయితీలు ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్ర రావు, మత్స్యశాఖ అధికారులు మిడియం మంగరాజు, యం. నాగపావని, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మత్స్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా పరిజ్ఞానాన్ని అందించారు అశ్వారావుపేట నియోజకవర్గంలో 5 మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి ఇటీవల నియమితులైన సోషల్ మీడియా ఇన్‌చార్జులకు సమాజంలో జరుగుతున్న టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్యెల్యే వివరించారు ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా ఉండాలన్నారు పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలాడిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు
యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే స్పష్టమైన సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో 5 మండలాల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జ్, లు తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని సన్మానించిన ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

### రాంపురం సహదేవుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేరు.

ఎబ్బేరు.కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# డి.బి.ఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో ఆపరేషన్ మెయింటెనెన్స్ నిధుల నుండి సుమారు రూ.8 లక్షల వ్యయంతో డి.బి.ఎం 55 కెనాల్‌లో జంగల్ క్లీనింగ్ మరియు పూడికతీత పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రారంభించారు.. మాట్లాడుతూ.రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది.
ఈ పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుంది. ఈ కెనాల్‌లో సంవత్సరాలుగా పేరుకుపోయిన గడ్డిని, పూడికను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహం మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు..ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కెనాళ్లలో కూడా శుద్ధి పనులు దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు. రైతులకు



ఎప్పటికప్పుడు సాగునీటి లభ్యత పెంచేందుకు తాను ప్రతి స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బ్లాక్ మరియు మండలం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 6 న జరిగే టి.ఏ. జి.ఎస్ ఆదివాసీ ఇల్లందు మండల మహాసభను జయప్రదం చేయండి

### ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలి హక్కుల సాధన కై నినదించాలి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి -టీ ఏ జి ఎస్

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామన ఆదివాసీ దినోత్సవ సభలు జెండా ఆవిష్కరణ లు నిర్వహించాలని అందులో భాగంగా ఆగస్టు 6 న టి ఏ జి ఎస్ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ మహాసభ జరగనున్న సందర్భంగా ఆదివాసీలు అధిక సంఖ్యలో కదిలి రావాలని టి ఏ జి ఎస్ జిల్లా నాయకులు వజ్జా సురేష్, మండల కార్యదర్శి కొడెం బోస్ కోరారు.ప్రపంచ ఆదివాసీ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఏ జి ఎస్ ) ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలో ఆదివాసీ దినోత్సవ సభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభను ఉద్దేశించి వారు




మాట్లాడుతూ ఆగస్టు 9 ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణకు ఆదివాసీలు నినాదించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివాసీ గ్రామంలో ఆదివాసీ ఆకుపచ్చ జెండా రెప రెప లాడాలని కోరారు. ఆదివాసీ మహాసభకు మండలంలో ఉన్న ఆదివాసీలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో చీమల రమణ,, పెనక రాములమ్మ, వేప నాగలక్ష్మి, చాట్ల సావిత్రి, ఈసం కరుణ, అమల, కౌసల్య, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సి హెచ్ పి లో పనికోల్పోయిన కార్మికులకు ఉపాది కల్పించాలి.



ఇల్లందు సి హెచ్ పి లో పని కోల్పోయిన కార్మికులకు ఉపాధి కల్పించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యు యు)రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దిన్,తెలంగాణ ప్రగతిశీల ఆటో%ద% మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం ఇల్లెందు ఏరియా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.బొగ్గు నాణ్యత లేదనే పేరుతో కేటిసి నుండి బొగ్గురవాణ నిలిపివేయడంతో ట్రాన్స్పోర్ట్,రైల్వే వ్యాగన్లు ఆగిపోవడంతో వీటిపై ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కార్మికులందరికీ ఉపాధి కల్పించే విధంగా సిహెచ్పిని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు,ఆర్ టీ ఏ పెంచినటువంటి లైసెన్స్ ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులందరినీ పర్మనెంట్ చేసి కనీస వేతనం నెలకు26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆటో,మోటార్,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు ఇల్లెందుఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి డి.మోహన్ రావు,నాయకులు కొండపల్లి శ్రీనివాస్,నరాటి వెంకటేశ్వర్లు,ఆదెర్ల అంజయ్య,తొగర సామెల్, రామిశెట్టి నరసింహారావు,డి. నూనెశ్వరరావు,ఎ. మహేందర్,బి.లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా యు ఎస్ పి సి

### ధర్నా పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా టిపిటిఎఫ్ కార్యదర్శి గుగులోతు భాగ్య రావు. మండల అధ్యక్షులు బి వెంకట్ రామ్.

రాష్ట్రంలో విద్యారంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి నిరంతరం పోరాడుతున్నది. ఐక్య ఉద్యమాలతో పోరాడి అనేక సమస్యలు సాధించుకుకున్నా చరిత్ర ఉంది కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అనంతరం గత పాలకులు నియంతృత్వ విధానం వల్ల ఐక్య ఉద్యమాలు నిర్వీర్యమైనవి. పి ఆర్ సి, బదిలీలు, ప్రమోషన్ల, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు స్థానికతను గుర్తించి ఇవ్వాలని యూఎస్పిఎస్ కోరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పెండింగ్ డీఏలను పరిష్కరిస్తామని గౌరవ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినారు. ఉద్యమాలకు ప్రాధాన్యతఇవ్వకుండా కాలయాపన చేశారు సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల



యూఎస్పిసి 3 దఫాలుగా ప్రభుత్వానికి తెలియచేయాలని నిర్ణయించుకున్నది . గత నెల 24 నా మండల ఎం ఆర్ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆగస్టు 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు యూఎస్పిసి పిలుపు ఇచ్చింది. ధర్నా పోస్టర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా టిపిటిఎఫ్ కార్యదర్శి గుగులోతు భాగ్య రావు , టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకటరా%శీ% ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు , దత్తం, శివ, డీబీకే పూర్ణిమ , కాయం లక్ష్మీనారాయణ , బి రాములు , ఈ శంకర్ గారు,కే వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్, పి జయరాజు , యుటిఎఫ్, జె శ్రీను , యుటిఎఫ్ మొదలైన వారు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, తహసిల్దార్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ప్లాస్టిక్ సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ ఓనర్ .

**యథేచ్ఛగా ఫ్యాక్టరీ సామాన్లు తీసుకుని వచ్చి శివలింగాపురం సాయిరాం ఫంక్షన్ హాల్ లో దింపుతున్నారు.**

శివలింగాపురం గ్రామంలో ప్లాస్టిక్ సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ పెట్టవద్దంటూ జిల్లా కలెక్టర్, మణుగూరు తహసిల్దార్ కి శివలింగాపురం గ్రామస్తులు ఫ్యాక్టరీ వద్దంటూ దీని వలన క్యాన్సర్, ఉదర సంబంధిత వ్యాధులు, గుండె సంబంధిత రోగాలు వచ్చే అవకాశం ఉందని,ప్రమాదకరమైన రసాయన వ్యర్థ పదార్థాలను ప్రభావం చేస్తుందని దీనివలన గ్రామాల ప్రజలు ఆనారోగ్యల బారిన పడి ప్రమాదం ఉందని గ్రామస్థులు ముక్త కంఠంతో జిల్లా కలెక్టర్, మణుగూరు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, మణుగూరు తహసిల్దార్ సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో ఉన్న సామాన్లు తీసివేయాలని అధికారులు చెప్పినారు.ఐన కావాలని ఈ రోజు 02బి08బి2025 నా సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో సామాన్లు పోక్లెన్ ద్వారా సామాన్లు దింపుతున్నారని,కావున తహసిల్దార్, జిల్లా కలెక్టర్ స్పందించాలని సామాన్లు వెంటనే వెనక్కు పంపి ,సీల్ చేయాలని గ్రామస్తులు, మరియు సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా , రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏం. రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్ సుపరి%శీ%టెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు , ఏ.ఎస్పీ .విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏ పి పి లు,జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు,పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మా స్థలాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదు



**రజకుల ఇళ్ల స్థలాల భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి**

కొత్తగూడెం గత కొన్నేళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ నిలువ నీడ కోసం ప్రభుత్వాలతో పోరాడి గెలుచుకున్న రజకుల ఇళ్ల స్థలాలను కొంతమంది భూకబ్జాదారులు యథేచ్ఛగా ఆక్రమించుకుని రాజ్యమేలుతున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోగుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలువురు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం సర్వే నంబర్ 137/1 లోని రజకుల స్థలాలలో కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1986లో ప్రభుత్వం రజకుల కోసం 5 ఎకరాల 20 కుంటల భూమి కేటాయించగా కొందరు ఇల్లు నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నామని, అది ప్రభుత్వ భూమిని గతంలో మండల తహసిల్దారు అందులో ఇల్లు నిర్మించుకోవడానికి వీల్లేదని చెప్పి పంచాయతీ కార్యదర్శి విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు ఇస్తే రజకులంతా ఏకమై హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నామని తెలిపారు. సదరు హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇంటి పన్నులు చెల్లిస్తూ కరెంటు కోసం అనుమతి తెచ్చి కరెంటు కూడా సప్లై తీసుకున్నామని, అక్కడ నివాసం ఉంటున్న పలువురు రజకులకు ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. కానీ రజకులు పట్ల చుంచుపల్లి మండల తాసిల్దార్ కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ రజకులు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ అధికారులు కూడా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ రజకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం జేఏసీ నాయకులు బాపనపల్లి సత్యవతి, నిమ్మటూరి మోహనరావు, చిదిమల్ల రాజశేఖర్, కనతాల శ్రీన, ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన ఎస్ కే సాబీర్ పాషా కి ఘన సన్మానం.

## ఇల్లందు డివిజన్ సమితి.

భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన ఎస్ కె సాబీర్ పాషా ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన ఏఐవైఎఫ్ ఇల్లందు డివిజన్ సమితి సభ్యులు ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్,ఇల్లందు పట్టణ మండల కార్యదర్శులు ఈర్ల రవి ,జగ్గని అనిల్ కుమార్ యాదవ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ యాకేష్, నాయకులు ప్రశాంత్,క్రాంతి తదితరులు ఉన్నారు



## వన సంపాదను పెంపోందిచు కోవాలి



:ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో శనివారం రోజున పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయురాలు గంజి అర్చన రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వన మహొత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మూడవ తరగతి విద్యార్థిని భారీ శివాక్షతో మొక్కలు నాటించారు ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు ఒక మొక్క నాటాలని అదేవిధంగా మనకు అందుబాటులో ఉన్న ఫలాల విత్తనాలు అడవిలో చల్లాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు ఆ విత్తనాలు మొలకెత్తి వృక్షాలుగా మారుతాయని వాటి నుంచి వచ్చే ఫలాలు అడవి ప్రాణులకు పరోక్షంగా ఆహారం అందించిన వాళ్ళం అవుతామని సూచించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, కుంచాల నిర్మల, మద్దెల నీరజ, యనమల్ల అనిత ,కొణతం స్వప్న, తోట అనిత ,బోళ్ళ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుప్పావడసేవా



గ్రామంలో ని ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన శ్రీ వెంకటశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల ఆలయంలో రెండవ సారి తిరుప్పావడ సేవా (అన్న కూటోత్సవం) కార్యక్రమం శ్రావణ మాసంలోని శనివారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యానిర్వహాణాధి కారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు వేద మంత్రోచరణల మధ్య ప్రత్యేక పూజలు , అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి చక్కెర పొంగిలి, దద్దోజనం, పులిహోరతో పాటు పలు రకాల తీర్థప్రసాదాలు తయారు చేసి , స్వామి వారి మూలవిరాట్ , అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పలు రకాల పూలమాలతో, తులసీ మాలలతో అలకరించి తిరుప్పావడ సేవా (అన్నకూటోత్సవం) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్యలు , భక్తులు, గ్రామస్థులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలోపడకేసిన పారిశుధ్యం

**గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో గరిపేట గ్రామం లో పారిశుద్ధ్య పరిస్థితి పూర్తిగా క్షీణించింది. ఎక్కడ చెత్త ఉంటే అక్కడే డంపింగ్ యార్డులుగా మారిపోయాయి. గతంలో గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలంలో ఇంటింటికీ ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరించడం జరుగుతుండగా, ప్రస్తుతం సర్పంచ్ పదవి కాలం ముగిసిన కారణంగా పారిశుధ్యం పూర్తిగా అదుపుతప్పింది.

ఆరు నెలలుగా పంచాయతీ ట్రాక్టర్ రిపేరు కానుండగా

ప్రస్తుతం గ్రామస్తులే ఇప్పుడు స్వయంగా చెత్తను తొలగించుకునే పరిస్థితి ఏర్పడింది. అధికారులు మరియు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రజల,సమస్యలు ముదిరిపోయాయి. ప్రధానంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో ప్రతి గ్రామపంచాయతీకి తగిన నిధులు కేటాయించి, కరెంట్ బల్బులు, బ్లీచింగ్ పౌడర్ వంటి అవసరాలను తీర్చాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు కోరుతున్నారు

## 72 గంటల నిరాహార దీక్షను

## విజయవంతం చేద్దాం

## తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్



తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ విజయేంద్ర సాగర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానంలో కామారెడ్డి డిక్లరేషన్లు వాగ్దానం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పాటు అయిన కాలయాపన చేస్తూ బిసి డిక్లరేషన్ ప్రకటించకపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ ఎన్నికల్లో ప్రకటించిన హామీని వెంటనే అమలు పరచాలని బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తూ బీసీ సమాజాన్ని చైతన్యపరిచారు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా రైల్ రోకో నిర్వహిస్తామని ప్రకటించడంతో తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పొందడం జరిగింది ఈ ఆర్డినెన్స్ గవర్నర్ గారికి పంపడం గవర్నర్ గారు న్యాయ సలహాలు తీసుకుంటామని బీసీ ఆర్డినెన్స్ పతులను రాష్ట్రపతి కార్యాలయానికి పంపడం తో వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్ష తేదీ 4 5 6 7 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ నిరాహార దీక్షను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు వనపర్తి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని దీక్షకు సంఘీభావం ప్రకటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు కే అనిషా శ్రీనివాసులు సాగర్ తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా వెంకటేష్ విజయ్ ముదిరాజ్ సర్దార్ బేగ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో టీడీపీని అణగదొక్కాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు సాగవు

### బిఆర్ఎస్ పై టీడీపీ నేత కనుకుంట్ల కుమార్ ఆగ్రహం



: మాజీ సీఎం కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పనికట్టుకొని బనకచర్లను ముందు ఉంచి ప్రాంతీయ విబేధాలు సృష్టించి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఎదగకుండా ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్, బీసీ నేత కనుకుంట్ల కుమార్ పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, గ్రామస్థాయి నుంచి సమావేశలు ఏర్పాటు చేసి బిఆర్ఎస్ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను, స్వార్థంతో చేసే మోసపూరిత ప్రసంగాలని, ప్రజలకు వివరించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతేగాక బనకచర్లపై రెండు రాష్ట్రల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి నిర్ణయం విలువరించి తరువాత ఎవరికీ అందవలిసిన వాటా వారికీ రాని నాడు మాట్లాడాలి తప్ప ప్రతి రోజు చెప్పిన అంశం మీద పలుమార్లు అబద్దం ఆడడం కెసిఆర్ కుటుంబనికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా ప్లేకార్డు ప్రదర్శన చేసిన వ్యక్తులు మిత్రులు అయ్యారని, కెసిఆర్ కు టికెట్ ఇచ్చి గతంలో తెరాసకి ఓట్లు వేయించిన పార్టీ శత్రువు అయిందన్నారు. మహబూబ్ నగర్ ఎంపీగా కెసిఆర్ కు తెలుగుదేశం పార్టీ ఓట్లు వెయ్యడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో అన్ని స్థాయి నాయకులు బిఆర్ఎస్ నాయకుల మోసాలను ప్రజలకు వివరిచాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చుంచుపల్లి మండల కన్వీనర్ మన్నేపల్లి కోటయ్య, సుజాతానగర్ మండల కన్వీనర్, ఎండీ అక్బర్ పాషా, కొత్తగూడెం పట్టణ నాయకులు బాసీత్ ఖాన్, విజయ్, వేణు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి శిబిరంలో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

### అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం

### సేవ కార్యక్రమలు చేసేందుకు

### మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది

### డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్



వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలోని కంబెంద్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ %–% 6 లో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్యాంప్‌ను కల్నల్ ఎస్.ఎస్. రామదురై నేతృత్వంలో విజయవంతంగా నిర్వాహించుకొని పది రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ రంగాల్లో తమ సామర్థ్యాన్ని చాటారు. ముఖ్యంగా డ్రిల్ పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, యుద్ధ విన్యాసాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, షాక్ క్లాసులు, రిపబ్లిక్ డే స్పెషల్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...మా విద్యార్థులు కేవలం పాఠశాల విద్యలోనే కాదు, జాతీయ స్థాయిలో భద్రతా వ్యవస్థకు అవసరమైన శిక్షణలోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా వాళ్లలో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల గౌరవం పెరిగింది అని ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు, శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా పొందరిని.మా పాఠశాల విద్యార్థులు ఎన్ సి సి లో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది చైర్మన్ చింతల నరేందర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి .

### రండి కదలి రండి చేయి చేయి కలుపుదాం.

### ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని

### విజయవంతం చేద్దాం

### ఆర్యవైశ్య మండల సంఘం

### అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు.

నేడు హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్లో ఏర్పాటుచేసిన వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సమావేశానికి సూర్యాపేట జిల్లా నుండి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా నుండి అన్ని మండలాల ఆర్యవైశ్య సోదరులు కదం తొక్కుతూ చేయి చేయి కలుపుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్యవైశ్య నాయకుల పోరాట పటిమకు మద్దతిస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులందరూ హాజరై రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అన్నారు. ఓబీసీలో అత్యధికంగా 15% ఉన్న ఆర్యవైశ్యులు ఐదు శాతం మంది ఉన్నారు. రాజకీయాలలో వెనుకబడి ఉన్న మనం అవకాశం ఉన్నచోట స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ఆర్యవైశ్య సత్త చాటాలని ప్రభుత్వం నుండి మనకు రావలసిన వాటాను మనం పొందేటందుకు పోరాటం చేయాలని రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ముందుకు వచ్చి పోరాడాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు రాజా, కార్యదర్శి నూనె నాగన్న, ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య,మహంకాళి సోమయ్య, మహంకాళి ప్రణీత్, బ్రహ్మదేవర బిక్షం, బ్రహ్మదేవర శ్రీనివాస్, మాడుగుల శంకర్, తోట సురేష్, నోముల పాపారావు, శ్రీరామ్ రామ్ కుమార్, మహంకాళి , సూర్యనారాయణ, మహంకాళి రమేష్, నోముల మహేష్ ధారం మోహన్, అజయ్ వీరేశం మరెందరో ముఖ్య నాయకులు పాల్గొనే సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాను.

## ప్రాథమిక ,ఉన్నత, పాఠశాలలో బాలికలకు

# మూత్రశాలలు మరుగుదొడ్ల కొరత

తెలంగాణ రాష్ట్రంలో 13,700 గ్రామ పంచాయతీలు మరియు 36,700 అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, పారిశుధ్య సౌకర్యాల కల్పనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ .

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పేద విద్యార్థినుల పారిశుద్ధ్య అవసరాలను తీర్చే సమయం లేదా అని బహుజన్ సమాజ్ పార్టీ, మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రశ్నించింది. పాఠశాలల్లో మరుగుదొడ్లు, శానిటరీ నాప్‌కిన్లు మార్చుకునే గదులు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని బీఎస్పీ పేర్కొంది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ-=జు+టా%), 2005 కింద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,700 గ్రామ పంచాయతీలలో (36,000 అంగన్‌వాడీ కేంద్రాలతో సహా) మరియు ప్రతి ప్రభుత్వ/ప్రభుత్వేతర పాఠశాలలో తప్పనిసరిగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ, మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ఆడబిడ్డలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని బీఎస్పీ నొక్కి చెప్పింది. ఈ చర్యలు విద్యార్థుల ఆరోగ్యాన్ని, విద్యను



ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తాయని పార్టీ తెలిపింది. ఈ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.

# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు..

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా

### కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు



గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు.భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు..

# రైతులకు చట్టాలను చుట్టాలు చెయ్యడమే లక్ష్యం.

### భూ భారతి రూపకర్త భూమి

### సునీల్ రెడ్డి

సాగు న్యాయ యాత్రలో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో భూ సమస్యలు మరియు పంట సాగు విధానాలపై రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూ భారతి రూపకర్త భూమి సునీల్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి ,లీఫ్ సంస్థ ప్రతినిధులు గున్నా రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల రైతాంగం పలు సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. వారు ఆ దరఖాస్తులను పరిశీలించి భూ రికార్డులు, భూ భారతి చట్టం పై పూర్తిగా అవగాహన కల్పించారు. రైతన్నలకు ఉపయోగపడే అనేక చట్టాలు ఉన్నాయని వాటన్నిటికీ తెలుసుకొని మనం వినియోగించుకోవాలని, రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే నా లక్ష్యమని అన్నారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ మండలాల పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలని ఇక్కడ 1/70 యాక్ట్ తో ఉందని దీంతో రైతులకు భూమి పట్టాల రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యకు ఎలాగైనా పరిష్కారం చూపాలని కోరారు. అంతేకాకుండా కనీసం



రైతు బీమా, రైతు భరోసా, రుణమాఫీ ఈ మూడింటికి వర్తించే విధంగా సర్కులర్ జారీ చేయాలని వారిని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ నాగరాజు, ఎ ఎం సి చైర్మన్ రాంబాబు, వైస్ చైర్మన్ బిచ్చ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు , వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, కసనబోయిన శ్రీనివాస్, తెల్లం బిక్షం,మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, లక్ష్మి, నిర్మల, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు, బరిగెల ఉపేందర్, చెరుకుపల్లి నరసయ్య, మంగీలాల్, తొట్టి కృష్ణ, పోలేబోయిన వెంకటేశ్వర్లు, బోడ రమేష్, నాగరాజు, పగడాల శ్రీను, పోతుగంటి సుమన్, నాయిని శ్రీనివాస్ రెడ్డి,తొట్టి అశోక్,గుర్రం అన్నపూర్ణ, కళావతి, వ్యవసాయ శాఖ అధికారులు తేజస్వీ, ఫయాజ్, అఖిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**





సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?

పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా



ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

# వాహనాల నెంబర్ ప్లేట్స్‌కు ఇన్ని రంగులు ఎందుకో తెలుసా? వాటి అర్థం ఏంటి?

**న్యూఢిల్లీ:** మన దేశంలో వాహనాల నంబర్ ప్లేట్స్ కలర్స్ రకరకాలుగా ఉంటాయి. నంబర్ ప్లేట్స్ వివిధ రంగుల్లో ఎందుకు ఉంటాయో మీరెప్పుడైనా గమనించారా? వాటి అర్థం ఏంటో తెలుసా..? వివిధ రంగుల్లో ఉండే నంబర్ ప్లేట్లు అధికారులు, వాహనాలు దేనిని ఉద్దేశించి ఉన్నాయో తెలుపుతాయి. మరి ఆ నంబర్ ప్లేట్ల అర్థం ఏంటో తెలుసుకుందాం..

భారతదేశంలో మీరు కొత్త వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడల్లా అది రవాణా శాఖ ద్వారా నమోదు చేయబడుతుంది. బదులుగా డిపార్ట్‌మెంట్ మీ వాహనానికి తెలుపు రంగులో ఉండే నంబర్ ప్లేట్‌ను జారీ చేస్తుంది. కానీ, మీ వాహనం కొనుగోలు చేసే ఉద్దేశ్యం వేరేది అయితే, మీ వాహనం నంబర్ ప్లేట్ రంగు కూడా మారుతుంది. మీరు నలుపు, నీలం, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, తెలుపు రంగులలో ఈ నంబర్ ప్లేట్లను ఉండటం చూసే ఉంటారు. ఈ కలర్స్ నంబర్ ప్లేట్ల అర్థం ఏమిటో తెలుసా? భారతదేశంలో ఉపయోగించే వివిధ రంగుల నంబర్ ప్లేట్ల గురించి తెలుసుకుందాం.భారతదేశంలో మీరు కొత్త వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడల్లా అది రవాణా శాఖ ద్వారా నమోదు చేయబడుతుంది. బదులుగా డిపార్ట్‌మెంట్ మీ వాహనానికి తెలుపు రంగులో ఉండే నంబర్ ప్లేట్‌ను జారీ చేస్తుంది. కానీ, మీ వాహనం కొనుగోలు చేసే ఉద్దేశ్యం వేరేది అయితే, మీ వాహనం నంబర్ ప్లేట్ రంగు కూడా మారుతుంది. మీరు నలుపు, నీలం, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, తెలుపు రంగులలో ఈ నంబర్ ప్లేట్లను ఉండటం చూసే ఉంటారు. ఈ కలర్స్ నంబర్ ప్లేట్ల అర్థం ఏమిటో తెలుసా? భారతదేశంలో ఉపయోగించే వివిధ రంగుల నంబర్ ప్లేట్ల గురించి తెలుసుకుందాం..

ఇండియన్ ఎంబ్లెమ్ ఉండే రెడ్ నంబర్ ప్లేట్లు: భారత ప్రభుత్వ చిహ్నం ఉండే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లను కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలకు ఉపయోగిస్తారు. వీటిని ఉన్నత స్థాయి అధికారులు, ప్రముఖులు వాడేందుకు అనుమతి ఉంటుంది.

ఇండియన్ ఎంబ్లెమ్ ఉండే రెడ్ నంబర్ ప్లేట్లు: భారత ప్రభుత్వ చిహ్నం ఉండే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లను కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలకు ఉపయోగిస్తారు. వీటిని ఉన్నత స్థాయి అధికారులు, ప్రముఖులు వాడేందుకు అనుమతి ఉంటుంది.

రెడ్ నంబర్ ప్లేట్లు: ఈ రెడ్ కలర్ నంబర్ ప్లేట్ టెంపరరీ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. వీటిని టెస్టింగ్ కోసం ఉపయోగిస్తారు. అధికారికంగా రిజిస్ట్రేషన్ కాని వాహనాలకు ఈ కలర్ నంబర్ ప్లేట్‌లను కేటాయిస్తారు.

రెడ్ నంబర్ ప్లేట్లు: ఈ రెడ్ కలర్ నంబర్ ప్లేట్ టెంపరరీ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. వీటిని టెస్టింగ్ కోసం ఉపయోగిస్తారు. అధికారికంగా రిజిస్ట్రేషన్ కాని వాహనాలకు ఈ కలర్ నంబర్ ప్లేట్‌లను కేటాయిస్తారు.

బాణం గుర్తు ఉన్న నంబర్ ప్లేట్లు: ఇక కొన్ని వాహనాలకు బాణం గుర్తుతో ఉన్న నంబర్ ప్లేట్లు ఉండటం చూసే ఉంటాము. ఇవి సైన్యం, ఆర్మీ, అలాగే నేవీ సాయుధ దళాలకు చెందిన వాహనాలకు ఉంటుంది. వీటిని రక్షణ శాఖ జారీ చేస్తుంది. ఈ కలర్ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ ఉండవు. ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుంది. స్పెషల్ లేన్స్ లేదా రూట్లకు యాక్సెస్ మంజూరు చేస్తారు.

బాణం గుర్తు ఉన్న నంబర్ ప్లేట్లు: ఇక కొన్ని వాహనాలకు బాణం గుర్తుతో ఉన్న నంబర్ ప్లేట్లు ఉండటం చూసే ఉంటాము. ఇవి సైన్యం, ఆర్మీ, అలాగే నేవీ సాయుధ దళాలకు చెందిన వాహనాలకు ఉంటుంది. వీటిని రక్షణ శాఖ జారీ చేస్తుంది. ఈ కలర్ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ ఉండవు. ట్రాఫిక్ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుంది. స్పెషల్ లేన్స్ లేదా రూట్లకు యాక్సెస్ మంజూరు చేస్తారు.

బ్లూ నంబర్ ప్లేట్లు: విదేశీ దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాలు లేదా కాన్సులేట్లకు చెందిన వాహనాలకు ఈ బ్లూ కలర్ నంబర్ ప్లేట్లు ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లను విదేశాంగ శాఖ జారీ చేస్తుంది. దౌత్యవేత్త దేశ లోగో లేదా చిహ్నంతో పాటు తెలుపు అక్షరాలు, సంఖ్యలు వీటిపై ఉంటాయి.

బ్లూ నంబర్ ప్లేట్లు: విదేశీ దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాలు లేదా కాన్సులేట్లకు చెందిన వాహనాలకు ఈ బ్లూ కలర్ నంబర్ ప్లేట్లు ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లను విదేశాంగ శాఖ జారీ చేస్తుంది. దౌత్యవేత్త దేశ లోగో లేదా చిహ్నంతో పాటు తెలుపు అక్షరాలు, సంఖ్యలు వీటిపై ఉంటాయి.

బ్లాక్ నంబర్ ప్లేట్లు: ఈ బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు సెల్ఫ్ డ్రివెన్ రెంటర్ కమర్షియల్ వెహికల్స్‌కు ఉంటాయి. వీటిని వాణిజ్య అవసరాల కోసమే ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ వాహనాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

బ్లాక్ నంబర్ ప్లేట్లు: ఈ బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలు సెల్ఫ్ డ్రివెన్ రెంటర్ కమర్షియల్ వెహికల్స్‌కు ఉంటాయి. వీటిని వాణిజ్య అవసరాల కోసమే ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ వాహనాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

గ్రీన్ నంబర్ ప్లేట్లు: ఎలక్ట్రిక్ వాహనాలకు గ్రీన్ నంబర్ ప్లేట్లను










మంజూరు చేస్తారు. వాహనం రకంతో సంబంధం లేకుండా, అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ నంబర్ ప్లేట్లను కేటాయిస్తారు అధికారులు. ఈ ప్లేట్‌పై అక్షరాలు, కోడ్ తెలుపు రంగులో ఉంటాయి.

గ్రీన్ నంబర్ ప్లేట్లు: ఎలక్ట్రిక్ వాహనాలకు గ్రీన్ నంబర్ ప్లేట్లను మంజూరు చేస్తారు. వాహనం రకంతో సంబంధం లేకుండా, అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు ఈ నంబర్ ప్లేట్లను కేటాయిస్తారు అధికారులు. ఈ ప్లేట్‌పై అక్షరాలు, కోడ్ తెలుపు రంగులో ఉంటాయి.

తెలుపు నంబర్ ప్లేట్: వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లు ఎక్కువగా తెలుపు రంగు నంబర్ ప్లేట్లను వాడతారు. ఇవి నాన్-కమర్షియల్ ప్రైవేట్ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లపై అక్షరాలు రాష్ట్ర కోడ్, జిల్లా కోడ్, వాహన యూనిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను సూచిస్తాయి.

తెలుపు నంబర్ ప్లేట్: వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లు ఎక్కువగా తెలుపు రంగు నంబర్ ప్లేట్లను వాడతారు. ఇవి నాన్-కమర్షియల్ ప్రైవేట్ వెహికల్స్‌కు మాత్రమే ఉంటాయి. ఈ నంబర్ ప్లేట్లపై అక్షరాలు రాష్ట్ర కోడ్, జిల్లా కోడ్, వాహన యూనిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను సూచిస్తాయి.

పసుపు రంగు నంబర్ ప్లేట్లు: టాక్సీలు, బస్సులు, ట్రక్కులు వంటి కమర్షియల్ వెహికల్స్ నంబర్ ప్లేట్లు పసుపు రంగులో ఉంటాయి. వీటిపై అక్షరాలు, సంఖ్యలు నలుపు రంగుతో ఉంటాయి. వీటిపై వైట్ ప్లేట్స్ మాదిరిగానే రాష్ట్రం, జిల్లా కోడ్‌ను సూచించే నంబర్స్ ఉంటాయి.పసుపు రంగు నంబర్ ప్లేట్లు: టాక్సీలు, బస్సులు, ట్రక్కులు వంటి కమర్షియల్ వెహికల్స్ నంబర్ ప్లేట్లు పసుపు రంగులో ఉంటాయి. వీటిపై అక్షరాలు, సంఖ్యలు నలుపు రంగుతో ఉంటాయి. వీటిపై వైట్ ప్లేట్స్ మాదిరిగానే రాష్ట్రం, జిల్లా కోడ్‌ను సూచించే నంబర్స్ ఉంటాయి.

# భారత్ గత ఏడాది చైనాను దాటి అత్యధిక జనాభా

**న్యూఢిల్లీ:** భారత్ గత ఏడాది చైనాను దాటి అత్యధిక జనాభా గల దేశమైందని ఐక్యరాజ్య సమితి అంచనాలు చెబుతున్నాయి. 145 కోట్ల జనాభా మార్కును చేరుకున్నాక, ఇక జనాభా పెరుగుదలకు ఈ దేశం ప్రాధాన్యం ఇవ్వదని అనుకోవడం సహజం. కానీ ఇప్పుడు జనాభా పెంపుపై చర్చ మరింత పెరిగింది.ఇటీవలే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల ప్రజలు ఎక్కు మంది పిల్లల్ని కనాలంటూ పిలుపునిచ్చారు.ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టింది. ఇంతకుముందు, ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. కానీ, ఇటీవల ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనను రద్దు చేసింది.అంతే కాకుండా, తక్కువ సంతానోత్పత్తి రేటు.. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కువ మంది పిల్లలను కనేందుకు ప్రోత్సాహకాలు అందించాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం కూడా త్వరలో ఇలాంటి నిర్ణయాన్ని అమలు చేయబోతోందని కొన్ని కథనాలు చెబుతున్నాయి.మరో పొరుగు రాష్ట్రం తమిళనాడు కూడా ఇదే తరహా విధానాలను అమలు చేసే ఆలోచనలో ఉంది.భారత్‌లో సంతానోత్పత్తి రేటు కొన్ని దశాబ్దాలుగా తగ్గుతూ వస్తోంది. 1950లో సగటున ఒక మహిళ 5.7 మంది పిల్లలను కంటే, ప్రస్తుతం ఆ సగటు రెండుకు పడిపోయింది.17 రాష్ట్రాలలో ఈ సగటు జనాభా స్థిరీకరణ స్థాయి కంటే తక్కువగా ఉంది. స్థిరీకరణ స్థాయి అంటే జనాభా సంఖ్యలో భారీ పతనం లేకుండా ఉండేందుకు అవసరమైన జననాల రేటు.ప్రస్తుతం దక్షిణాదిలోని 5 రాష్ట్రాల సగటు సంతానోత్పత్తి రేటు 1.6 కన్నా తక్కువగా ఉంది. కర్ణాటకలో సంతానోత్పత్తి రేటు 1.6, తమిళనాడులో 1.4గా ఉంది.అంటే ఈ రాష్ట్రాలలో సంతానోత్పత్తి రేట్లు అనేక యూరప్ దేశాలతో సమానంగా కానీ అంతకంటే తక్కువ కానీ ఉన్నాయి.అయితే దేశంలో మారుతున్న జనాభా గణాంకాలు ఎన్నికల ప్రాతినిధ్యం, రాష్ట్రాలవారీ పార్లమెంట్ స్థానాలు, కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి.ఆర్థికంగా కొన్ని ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉంటూ దేశ ఆదాయం పెంపులో తమ వంతు పాత్ర పోషిస్తున్నా జనాభా నియంత్రణ విధానాల వల్ల తాము మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని దక్షిణ రాష్ట్రాలు భావిస్తున్నాయి. జనాభా ఆధారంగా కేంద్రం నుంచి వచ్చే నిధుల వాటాలో నష్టపోతున్నామని ఈ రాష్ట్రాలు భావిస్తున్నాయని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ గోలి 'బీబీసీ'తో చెప్పారు.పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అప్పుడు ఆర్థికంగా సంపన్నంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశాలుంటాయి.కేంద్రం ఇచ్చే నిధులను జనాభా పరంగా కేటాయిస్తే అప్పుడు ఆర్థిక ఇబ్బందులు రెట్టింపవడంతో పాటు విధానాల రూపకల్పన కష్టతరం అవుతుందని దక్షిణాది రాష్ట్రాలు భావిస్తున్నాయి.2022నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాలు ఎక్కువ పార్లమెంటు సీట్లు దక్కించుకుంటే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు సీట్లను నష్టపోయే అవకాశాలున్నాయి.ఇది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రభావం చూపుతుందని పరిశీలకులు కేఎస్ జేమ్స్, శుభ్ర కృతి అంచనా వేస్తున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా అనేక మంది బీజేపీ నాయకులు నిధుల కేటాయింపు, పార్లమెంటు సీట్ల కేటాయింపులలో మార్పుల ప్రక్రియలో తొందరపడబోమనే సూచనలు ఇచ్చారు.'వాస్తవానికి రాష్ట్రాలు ఈ అంశాలపై ఎక్కువ ఆందోళన చెందాల్సిన పని లేదు. ఇవి కేంద్రంతో పరస్పర చర్చలలో పరిష్కరించుకోగలిగిన సమస్యలే. అసలైన సమస్య మరొకటి ఉంది' అని శ్రీనివాస్ గోలి అన్నారు.జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడం, అదే సమయంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతుండడం అనేది భారత్ ఎదుర్కోవాల్సిన కీలక సవాల్ అని ఆయన అన్నారు.ఫ్రాన్స్ జనాభాలో వృద్ధుల సంఖ్య 7 శాతం నుంచి 14 శాతానికి పెరగడానికి 120 ఏళ్లు.. స్వీడన్‌లో ఇంతేస్థాయిలో రెట్టింపు కావడానికి 80 ఏళ్లు పట్టగా భారత్‌లో అందుకు 28 ఏళ్లే పట్టొచ్చని శ్రీనివాస్ అంచనా వేశారు. దేశవ్యాప్తంగా చిన్న కుటుంబాలను ప్రోత్సహించిన కుటుంబ సంక్షేమ పథకాలే ఈ మార్పును సాధ్యం చేశాయి.

# వెంటాడిన విషాదం.. నాలుగేళ్ల మనవడిని బలితీసుకున్న బాల్కనీ.. 4ఏళ్లకు తాతయ్య ..



తెల్లవారుజామున 2 గంటల సమయంలో జంబలాల్ అపార్ట్ మెంట్ 8వ అంతస్తు నుంచి ఒక్కసారిగా దూకేశాడు. పెద్ద శబ్దం రావడంతో అది విన్న అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వచ్చి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధుడు కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు,అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వైద్యులు అప్పటికే కటోథియా మృతి చెందినట్లు నిర్ధారించారు.సాధారణంగానే మన అందరి ఇళ్లలోనూ మనవడు, మనవరాలు అంటే అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలకు ఎనలేని ప్రేమ, అనురాగం. ఇక తాతా మనవడి మధ్య అనురాగం వెలకట్టలేనిది. మనవడితో పాటు ఆ తాతయ్య కూడా చిన్నపిల్లవాడిగా మారిపోతాడు. మనవడితో కలిసి ఆడుతూ పాడుతూ తమ వృద్ధాప్యాన్ని కూడా మర్చిపోతుంటారు. అలాంటిది ఓ తాతయ్యకు తీరని దుంఖం ఎదురైంది. తన నాలుగేళ్ల మనవడు ప్రమాదవశాత్తు వీరుంటున్న అపార్ట్‌మెంట్ 8వ అంతస్తు నుండి కిందపడి మరణించాడు. దాంతో ఆ తాతయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గత నాలుగేళ్లుగా మనవడి జ్ఞాపకాలతోనే గడుపుతున్నాడు.. చివరకు ఆ 69ఏళ్ల తాతయ్య కూడా అపార్ట్‌మెంట్ 8 అంతస్తు నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన తమిళనాడు రాష్ట్రంలో వెలుగు చూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..తమిళనాడు రాజధాని చెన్నైలోని వెప్పరిలో 69 ఏళ్ల వ్యక్తి ఎనిమిదో అంతస్తు నుంచి కిందపడి మృతి చెందాడు. మనవడు చనిపోవడంతో మనస్తాపానికి గురైన 69 ఏళ్ల వృద్ధుడు తన అపార్ట్‌మెంట్ 8వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా కుటుంబ సభ్యులు విలపిస్తూ చెప్పారు. 69 ఏళ్ల కటోథియా అనే వృద్ధుడు చెన్నైలోని వేప్పేరికి చెందినవాడు. అదే ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. అతను వ్యాపారవేత్త. వేప్పరిలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని 8వ అంతస్తులో భార్య, ఇద్దరు కూతుళ్లతో కలిసి నివాసం ఉండేవాడు.అతని పెద్ద కూతురు కొడుకు నాలుగేళ్ల దర్శన్ అంటే అతనికి ఎంతో ఇష్టం. సమయం దొరికిన ప్రతి సారి మనవడితోనే కాలక్షేపం చేసేవాడు. అయితే, 2020లో ఇంట్లో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు దర్శన్ 8వ అంతస్తులోని అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి పడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కటోథియా తన మనవడి మరణాన్ని తట్టుకోలేక పోయాడు. రోజులు గడుస్తున్నప్పటికీ అతడు ఆ బాధలోంచి బయటపడలేక పోయాడు. ఎంతమంది వైద్యులకు చూపించినా, ఎన్ని మందులు వాడినా ఫలితం లేకపోయింది. ఎప్పుడూ మనవడితో మాట్లాడుతున్నట్టుగానే ఉండేవాడని, ఇంట్లో అందరూ నిద్రపోయిన తరువాత బాల్కనీలో ఒక్కడే నిశ్శబ్దంగా కూర్చోవటం చేసేవాడని, ఈ బాల్కనీ తన మనవడిని బలితీసుకుందని ఎప్పుడూ ఆవేదనగా ఉండేవాడని కుటుంబ సభ్యులు వివరించారు.

# రోడ్డు రోలర్ శబ్దాన్ని భూకంపంగా పొరబడి.. స్కూల్ కిటికీలోంచి దూకేసిన విద్యార్థులు! తర్వాత జరిగిందిదే..




న్యూఢిల్లీ:స్కూల్ భవనం పక్కనే రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రోడ్డు రోలర్ అక్కడ పనులు చేస్తుంది. అయితే పక్కనే ఉన్న ప్రభుత్వ స్కూల్లోని పిల్లలు ఆ శబ్దాలను విన్నారు. పైగా వారి టేబుళ్లు, పుస్తకాలు కూడా ప్రకంపనలకు కదలడం గమనించారు. అంతా వారంతా భూకంపం వచ్చిందని పొరబడి.. అమాంతం స్కూల్ భవనం కిటికీలోంచి కిందకి దూకేశారు. ఆ తర్వాత ఏం జరిగిందంటే.. రోడ్డు నిర్మాణ పనుల్లో ఉన్న రోడ్డు రోలర్ శబ్దాన్ని విని పక్కనే ఉన్న స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులు భూకంపంగా పొరబడ్డారు. అంతే.. స్కూల్ భవనం పడిపోతుందన్న భయంతో హాహాకారాలు చేసుకుంటూ బయటకు పరుగులు తీశారు. కొందరైతే ఏకంగా తరగతి గది కిటికీ తలుపులు తెరచి అందులో నుంచి కిందికి దూకేశారు. దీంతో ఆ విద్యార్థులంతా చావుబతుకుల మధ్య పోరాడుతున్నారు. ఈ విచిత్ర ఘటన పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్సులోని జహానియన్, ఖనేవాల్ జిల్లాలో బుధవారం (డిసెంబర్ 19) చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో లాహెూర్‌కు 350 కిలోమీటర్ల దూరంలోని ఖనేవాల్ జిల్లాలోని జహానియన్‌లో ఓ పాఠశాల ఉంది. అందులో 12 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు చదువుతున్నారు. అయితే బుధవారం విద్యార్థులంతా తరగతి గదిలో ఉండగా వారికి కంపనాలు పోలిన ధ్వనులు వినిపించాయి. స్కూల్ పక్కనే ఉన్న రహదారి నిర్మాణ పనులలో భాగంగా రోడ్ రోలర్ కారణంగా ఈ విధమైన శబ్దం వినిపించింది. సరిగ్గా అదే సమయానికి తరగతి గదిలో టీచర్లు కూడా లేకపోవడంతో పిల్లలంతా రోడ్డు రోలర్ శబ్దాలను భూకంపంగా భావించారు. దీంతో భూకంపం వస్తుందని, స్కూల్ భవనం కూలిపోవచ్చని భావించి ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికలు ఒక్కసారిగా భయంతో మొదటి అంతస్తునుంచి కిందకు మెట్ల మార్గంలో పరుగులు తీశారు. వీరిలో ఎనిమిది మంది భవనం మొదటి అంతస్తు కిటికీలో నుంచి కిందకి దూకేశారు.దీంతో తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని దవాఖానకి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో ఓ బాలిక మాట్లాడుతూ.. 'మేము క్లాస్‌రూమ్‌లో దాదాపు 20 మంది ఉన్నాం. ఉన్నట్లుండి మా క్లాస్ రూంలోని వస్తువులు, పరిసరాలు కదులుతున్నట్లు అనిపించింది. పెద్ద శబ్దం కూడా విన్నాం. ఇది భూకంపం అనుకుని, పైకప్పు కూలిపోతుందన్న భయంతో కొంతమంది అమ్మాయిలు కిటికీలో నుంచి దూకేశారు. వాళ్లను చూసి నేను కూడా దూకేశాను' అని చెప్పింది. ఇక ఈ ఘటనపై పంజాబ్ ముఖ్యమంత్రి మర్యమ్ నవాజ్ స్పందిస్తూ.. గాయపడిన బాలికలకు సాధ్యమైనంత మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆరోగ్య అధికారులను ఆదేశించారు.

# గురుదక్షిణ - మాతృదక్షిణ



**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రి వేళ, భీతగొలిపే ఈ శ్మశానంలో, తల పెట్టిన కార్యం సాధించేందుకు, దృఢ సంకల్పంతో నువ్వు చేస్తున్న ధైర్య సాహసాలు మెచ్చదగినవే. అయితే వాటితో పాటు మనిషికి లోకజ్ఞత, సమయస్ఫూర్తి, లక్ష్య శుద్ధి ఎంతో అవసరం. అవి లేనివాడు కార్యం సిద్ధించే తరుణంలో దాన్ని చేజేతులా జారవిడవడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణంగా సునందుడనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను" అంటూ ఇలా చెప్ప సాగాడు**



పూర్వం విరూపదేశానికి బృహస్పతి లాంటి బుద్ధిశాలి అయిన మంత్రి వుండేవాడు. మహారాజు శూరసేనుడు ప్రతి విషయానికి మంత్రి మీదనే ఆధార పడేవాడు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా వుంది. దురదృష్టవశాత్తు మహామంత్రి అకాల మరణానికి గురయ్యాడు. శూరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకుని, ఆయన సలహాలతో రాజ్య పాలన చేయ సాగాడు.కొత్త మంత్రికి రాజును మెప్పించడం బాగా తెలుసు కానీ, సలహాలివ్వడం బొత్తిగా చేత కాదు. అయినా తనకు తోచిన సలహాలిస్తూంటే రాజ్యపాలన అస్తవ్యస్తంగా సాగింది. కొందరు రాజుకీ విషయం చెబితే ఆయన అంగీకరించి, "మంత్రి సలహా తోనే రాజ్యం సుభీక్షంగా వుంది. మంత్రి అన్నవాడు తప్పుడు సలహాలివ్వలేదు. రాజ్యంలో ఇబ్బందులు వస్తే అవి తాత్కాలికం," అన్నాడు.చివరకు రాజగురువు కూడా శూరసేనుడిని, మంత్రి సలహాల గురించి హెచ్చరించాడు. రాజు నవ్వి, "గురువర్యా! తమకు దేవకార్యాల గురించి తెలిసినట్లు రాజకార్యాల గురించి తెలియదు. పాత మంత్రి సలహాలను కూడా ఆరంభంలో కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. కొత్త మంత్రి సలహాల గొప్పతనం, కొద్ది కాలంలోనే అందరూ అర్థం చేసుకుంటారు" అన్నాడు.అందుకు రాజగురువు ఏమి అనలేక పాత మంత్రి ఇంటికి వెళ్ళాడు. పాత మంత్రి భార్య ఆయనకు నమస్కరించి ఉచితాసనం చూపించింది. రాజ గురువు ఆమెను ఆశీర్వదించి, "అమ్మాయీ! మహారాజు శూరసేనుడు, నీ భర్త వల్ల బాగా ప్రభావితుడైనాడు. కానీ నీ భర్త మంత్రి స్థానాన్ని ఇప్పుడొక మూరు?డు ఆక్రమించాడు. వాడు తన తప్పుడు సలహాలతో దేశానికి హాని కలిగిస్తున్నాడు. మెచ్చుకోలు కబుర్లతో రాజుని మెప్పించి, తన స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. కేవలం మంత్రి సలహాలపైనే ఆధార పడడం, ఏ రాజుకూ మంచిదికాదని శూరసేనుడు గ్రహించలేకపోతున్నాడు. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. కాని నువ్వు దేశానికొక ఉపకారం చేయాలి. నీ కుమారుడు సునందుడికిప్పుడు పదేళ్ళ వయసు గదా! చండకారణ్యం లోని వితండుడి గురుకులాశ్రమానికి వాణ్ని పంపు. వితండుడు నీ కుమారుడిని విచక్షణ జ్ఞానం గల మహా మంత్రిగా తీర్చి దిద్దుతాడు. నీ కుమారుడు విద్య ముగించుకుని తిరిగి వచ్చేవరకూ, మన దేశానికి మోక్షం లేదు," అన్నాడు.పాత మంత్రి భార్య అందుకు సరేనని అలాగే చేసింది. పదేళ్ళ వయసులో సునందుడు, తల్లిని విడిచి చండకారణ్యం చేరుకున్నాడు.అక్కడ వితండుడు, వాణ్ణి చూసి విషయమడిగి తెలుసుకుని, "గురుకులానికి జ్ఞాన సముపార్జన కోసం రావాలి. మంత్రి పదవిని ఆశించి రాకూడదు. అయినా నీకింకా పదవి గురించి ఆలోచించే వయసు రాలేదు." అన్నాడు.సునందుడు వితండుడికి నమస్కరించి, "గురువర్యా! నా తండ్రి మంచి సలహాలతో మహారాజుకు సాయ పడిన మాట నిజం. ఆ విధంగా దేశానికి ఉపకారం జరిగింది. కానీ నా తండ్రి కారణంగా రాజుకు మంత్రి సలహాలన్నీ మంచి సలహాలేనన్న దురభిప్రాయం కలిగింది. అది తొలగించాల్సిన భాద్యత నాది. సమర్థుడైన మంత్రి, రాజులో విచక్షణా జ్ఞానాన్ని పెంచుతాడు తప్ప, అన్నింటికీ తనపై ఆధారపడేలా చేయడు. నా తండ్రి చేసిన తప్పును సవరించడం కోసమే నేను తమ వద్దకు వచ్చాను." అన్నాడు.వితండుడు, సునందుణి దీవించి, "నీలో గొప్ప తెజస్సుంది. నీ మాటలు వయసుకు మించిన తెలివిని సూచిస్తున్నాయి. నిన్ను సకల శాస్త్ర పారంగాతుడిని చేసి, నా తర్వాత ఈ గురుకులాన్ని నీకి అప్పగించాలనిపిస్తోంది. అయితే, నీ అభిప్రాయం కూడా న్యాయమైనదే! కానీ ఒక్క విషయం గుర్తుంచుకో! కేవలం ఉద్యోగం, పదవిని ఆశించి చదివేవాడు, జీవితంలో ఎందుకూ కొరగాకుండా పోతాడు." అన్నాడు.సునందుడు వినయంగా తలవంచి ఊరుకుని, ఆ రోజే విద్యాభ్యాసం ప్రారంభించాడు. వితండుడు వాడికి అన్నీ నేర్పుతూనే రాజరికం, మత్రంగాల గురించి కూడా వివరిస్తుండేవాడు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడిచేసరికి, వాడు తనకంటేముందు చేరినవారిని కూడా అధిగమించి గురుకులంలో ప్రథముడుగా నిలిచాడు.ఒక రోజు వితండుడు శిష్యులు అందర్నీ సమావేశ పరించి, "మీ లో రమాకాంతుడు ఎందుకూ కోరగానివాడని గుర్తించాను. ఇన్నేళ్ళ నా శిక్షణ వాడి విషయంలో వృధా అయిందని నాకెంతో బాధగా వుంది. మీలో ఎవరైనా వాడి బాధ్యతను స్వీకరించి, వాడి మెదడులో రవ్వంత జ్ఞానాన్ని ప్రవేశించ పెట్టినా, నాకు సంతోషం. అలా చేసినవాడికి నా తదనంతరం గురుకులం అప్ప జెబుతాను." అన్నాడు.ఇది వింటూనే రమాకాంతుడు కోపంగా లేచి, "నా సాటి వారిచేత పాఠాలు చెప్పించుకునేందుకు నేనిక్కడికి రాలేదు. నలుగురి ముందూ నా గురువే నన్నిలా అవమానించాక, నాకిక్కడ పనేముంది?" అని వెళ్ళిపోయాడు.అప్పుడు వితండుడు నిట్టూర్చి, "రమాకాంతుడికి మంత్రి కావాలన్న కొరిక బలంగా వుంది. అందువల్ల ఏ విద్య అబ్బలేదు." అన్నాడు.మరొక రెండు సంవత్సరాలకు సునందుడి విద్యాభ్యాసం పూర్తయ్యింది. వాడు వితండుడిని గురుదక్షిణగా ఏమి కావాలని అడిగాడు."నువ్వు నా గురుకులాన్ని నడుపుతానంటే అదే నాకు గురుదక్షిణ!" అన్నాడు వితండుడు."గురువర్యా! గురువుకంటే ప్రథమ స్థానం తల్లిదని సర్వ శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మాతృదక్షిణను కాదని గురుదక్షిణ ఇమ్మని తమరాదేసిస్తే, అలాగే చేస్తాను!" అన్నాడు సునందుడు."పదిహేనేళ్ళ వయసుకే ఇంతవాడివయ్యావు. నీ జ్ఞానం ఒక రాజ భావనానికీ, నీ తెలివి ఒక రాజుకు పరిమితం కావడం ఇష్టం లేక అలా అన్నాను. నీ మనసుకు తోచిన పని ఏది చేస్తే, అదే నా గురు దక్షిణ. వెళ్లిరా నాయనా!" అన్నాడు.ునందుడు విరూపదేశారిగ వెళ్ళాడు. సూరసేనుడు ఇప్పుడు రాజ్యమేలడం లేదని, ఆయన అనారోగ్యంతో మంచం పట్టడం వల్ల మూడు సంవత్సరాల నించి ఆయన కుమారుడు వీరసేనుడు రాజ్యమేలుతున్నాడని తెలుసుకున్నాడు.వీరసేనుడు గొప్ప అహంకారి. అన్నీ తనకే తెలుసనుకుంటాడు. తనకు సలహాలివ్వడానికి కాక, తను చెప్పింది అవుననడానికి మంత్రి కావాలి అతడికి! తన తండ్రి సూరసేనుడిని మెప్పించిన మంత్రి అనర్హుడని అంతా అనడం వల్ల, కొత్త మంత్రి కోసం ప్రకటన చేశాడు.సునందుడు ఇల్లు చేరగానే తల్లి ఈ విషయాలన్నీ చెప్పి, "నువ్వు సరైన సమయానికి వచ్చావు. రేపే వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకోబోతున్నాడు. నువ్వాయనకు మంత్రివై, తండ్రిని మించిన తనయుడనిపించుకోవాలి." అన్నది.దురదృష్టం కొద్ది ఆ రాత్రే సునందుడికి వొళ్ళు తెలియని జ్వరం వచ్చింది. అప్పుడు రాజగురువు వచ్చి వాణ్ణి కలుసుకుని, "నాయనా! కొత్త మంత్రి ఎన్నిక అయిపోయింది. నీవు వచ్చినట్లు నాకు ఆలస్యంగా తెలిసింది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నాతొ వస్తే రాజుకు నిన్ను పరిచయం చేస్తాను. నేను చెబితే ఇద్దరు మంత్రులను తీసుకునేందుకు రాజు వెనకాడడు. ప్రస్తుత పరిస్థితిలో దేశానికి నీ అవసరం ఎంతైనా వుంది." అన్నాడు.సునందుడు అందుకు అంగీకరించినా, ముందుగా కొత్త మంత్రిని కలుసుకుని మాట్లాడాలన్నాడు. రాజగురువు వాణ్ణి కొత్త మంత్రి వద్దకు తీసుకు వెళ్ళాడు. వితండుడు ఎందుకూ పనికి రానివాడని తీర్మానించిన రమాకాంతుడక్కడ వాడికి కొత్త మంత్రి వేషంలో దర్శనమిచ్చాడు.ఇద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నాక, రాజగురువు రామాకంతుడికి తన మనసులోని మాట చెప్పాడు. అందుకు రమాకాంతుడు ఎంతో సంతోషించి, "మనమిద్దరం కలిసి మంత్రులుగా ఒకే రాజు వద్ద పనిజేయడం, నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు. సునందుడు మాత్రం రామాకాంతుడి భుజం తట్టి, "నేను నిన్ను అభినందించాలని వచ్చాను. గురువుగారు గురుకులం బాధ్యతా తీసుకుంటే, అదే నా గురుదక్షిణ అన్నారు. ఆయన మాట కాదనలేను. నేనిప్పుడు చండకారణ్యానికి వెళుతున్నాను." అని ఇంటికిపోయి, తల్లిని వెంటబెట్టుకుని చండకారణ్యం లోని గురుకులానికి బయలుదేరాడు.భేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గురుదక్షిణకంటే, మాతృదక్షిణ ముఖ్యమని రాజ్యానికి తిరిగి వచ్చి మంత్రి కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకునే రోజునే తనకు జ్వరం వచ్చి ఇల్లు కదలలేకపోవడం దైవ సంకల్పం అనుకున్నాడా? అలా కాక, రామాకాంతుడి వంటి పనికిమాలిన వాడితో కలిసి పని చేయడం అవమానంగా భావించాడా? అన్నిటినీ మించి, అలాంటి అసమర్థుడు మంత్రిగా ఉన్నప్పుడే రాజుకు తనబోటివాడి అవసరం అతిముఖ్యమని ఎందుకు గ్రహించలేక పోయాడు? వితండుడి వంటి ఉద్దండ పండితుడి వద్ద శిక్షణ పొందినా సునందుడిలో లోకజ్ఞానం, సమయ స్ఫూర్తి, లక్ష్యశుద్ధీ లోపించడానికి కారణం ఏమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు.దానికి విక్రమార్కుడు, "తన విద్యా, తెలివితేటలూ ఒక రాజుకు పరిమితం చేయకుండా, ఎందరికో ఉపయోగపడేలా చేయమని గురువు చెప్పినా వినకుండా, సునందుడు ఇంటికి తిరిగి వచ్చాడు.

అందుకు కారణం వాడికి తల్లీ, రాజగురువుల పట్ల గల భక్తీ గౌరవాలు. అయితే, కొత్త రాజు వీరసేనుడు మంత్రిని ఎన్నుకున్న తీరు వాడిని ఆశ్చర్య పరచాడమేగాక, ఆలోచించేలా చేసింది.

వీరసేనుడు అహంకారే కావచ్చు, కాని తెలివైనవాడు. ఆయన తెలివితక్కువ వాడైతే, మంత్రి తెలివైనవాడైనా తెలివి వృధా. సునందుడు తెలివైనవాడు కాబట్టి తన సలహాలతో రాజుకు సాయపడగలడు. అయితే రాజు తన తెలివి అంటా వెచ్చించి రామాకాంతుడిని మంత్రిగా ఎన్నుకున్నాడు. ఒక తెలివైనవాడు రామాకాంతుడి లాంటి వాణ్ణి మంత్రిగా ఎన్నుకున్నాడాంటే అర్థమేమిటి? ఆయన దృష్టిలో మంత్రి పదవికి ఏమాత్రమూ విలువు లేదన్న మాట. అది కేవలం అలంకారప్రాయం మాత్రమే. అలాంటి మంత్రి పదవికోసం, సునందుడు తన విద్యావిజ్ఞానాలను వృధా చేసుకుంటే, అది మాతృ దక్షిణ అనిపించుకోదు. అందుకే వాటిని గురుదక్షిణ గా ఇచ్చి, గురుకులాన్ని సమర్ధవంతంగా నడిపి, తన జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకున్నాడు.

# ఉల్లిపాయల పండుగ!



రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు. ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

# పట్టు తప్పితే... గల్లంతే!



మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతవ్వడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా?అమెరికా హవాయి ద్వీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది.

అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది. మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి. ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది. దఅయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.

# చెక్కుచెదరని టవర్!



వందేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనకఅనేక విశేషాలున్నాయి.ఆండ్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు. ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది. నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు. టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.

## కాగితం పువ్వు

కావలసిన వస్తువులు:
రంగు కాగితాలు
స్ట్రా
పెన్సిల్
కత్తెర
జిగురు
టేప్



**తయారుచేయు విధానం:**
తెల్లకాగితంపై పువ్వు రేకులను గీయండి. తరువాత ఆ గీతల వెంబడి కత్తిరించండి. ఫ ఇప్పుడు మొదటి రేకును చివరి రేకును జిగురుతో అతికించండి. ఫ ఈ పువ్వును స్ట్రాకి ఒక చివర టేప్‌తో అతికించండి. పసుపు రంగు కాగితాన్ని స్ట్రాపై అతికించండి. ఆకుపచ్చరంగు కాగితంతో కొన్ని ఆకులను తయారు చేసుకోండి. ఈ ఆకులను స్ట్రాకి రెండు వైపులా అతికిస్తే కాగితం పువ్వు రెడీ!

# సర్వైకల్ క్యాన్సర్ రాకుండా..



డాక్టర్ గారూ నమస్తే. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఏ వయసులో వేసుకోవాలి. ఇలాంటి క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లు మార్కెట్‌లో ఇంకేమైనా ఉన్నాయా? ఎంత ఖర్చు అవుతుంది? ఎక్కడ లభిస్తాయి?

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్లను తొమ్మిదేళ్ల నుంచి పదిహేనేళ్లలోపు ఆడపిల్లలైతే.. రెండు డోసులు వేయించాలి. తొలిడోసు తర్వాత ఆరునెలలకు మరో డోసు వేస్తారు. ఒక్కో డోస్ రెండు వేల దాకా అవుతుంది. పెద్దవాళ్లు కూడా వేయించుకునే వీలుంది. నిజానికి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను 45 ఏళ్ల వయసులోనూ తీసుకోవచ్చు. కాకపోతే, పెళ్లికి ముందు అయితే మంచిది. ఎందుకంటే, ఈ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. ఇది సంభోగం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. హెచ్‌పీవీలో చాలా రకాలు ఉంటాయి. అలా అని, అన్నిటి వల్లా క్యాన్సర్ రాదు. హైరిస్క్ హెచ్‌పీవీ వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుంది. శరీరంలో ఉండేది మామూలు వైరసా, హైరిస్క్ వైరసా అనేది బయటికి తెలియదు కాబట్టి, లైంగిక జీవితం ప్రారంభించకముందే ఈ వ్యాక్సిన్లు తీసుకుంటే మంచిది. ఇవి వేయించుకున్నా సరే.. పెళ్లయ్యాక లేదా సెక్స్ జీవితం ప్రారంభించిన మూడేళ్ల తర్వాత పాప్‌స్మియర్ తప్పకుండా చేయించుకోవాలి. పదిహేను దాటాక అయితే, మొదటి డోసు తర్వాత రెండు నెలలకు ఒకటి, ఆరునెలలకు మరొకటి చొప్పున మూడు డోసులు తీసుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా దాదాపు 80 శాతం వరకూ ఇవి నియంత్రించగలవు. మిగతా క్యాన్సర్లకు ఎలాంటి వ్యాక్సిన్లూ అందుబాటులో లేవు. ఏ వయసు వాళ్లయినా వేసుకోగలిగే మరో వ్యాక్సిన్ హెపటైటిస్-బి. ఇది లివర్ క్యాన్సర్ రాకుండా అరికడుతుంది. కామెర్లతో వచ్చే ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. హెపటైటిస్-బి పరీక్ష నెగెటివ్ వస్తే ఈ డోస్ వేయించుకోవచ్చు.

# రైతుకు రొక్కం.. చేనుకు శోభ!



మా నాన్న భద్రయ్య హెడ్ మాస్టర్. సొంతూరు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మాకు యాభై ఎకరాల సేద్యం ఉంది. కూలీలు ఉన్నా కుటుంబ సభ్యులు కూడా కష్టపడక తప్పదు. చదువుకునే రోజుల్లో నేనూ పొలానికి వెళ్లేదాన్ని. అప్పట్లో ఇన్ని పనిముట్లు లేవు. ఇన్నిన్ని వంగడాలు లేవు. నేను హైదరాబాద్‌లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ చదివాను. అప్పట్లో హైదరాబాద్‌లో మత ఘర్షణల వల్ల చాలా రోజులు కాలేజ్ మూసేశారు. క్లాసులు సక్రమంగా జరిగేవి కాదు. దీంతో ఎంసెట్ సరిగా రాయలేకపోయాను. చదివితే వ్యవసాయ శాస్త్రమే చదవాలనే పట్టు దలతో డిగ్రీలో చేరలేదు. ఎంసెట్ రెండో ప్రయత్నంలో మంచి ర్యాంక్ వచ్చింది. బీఎస్సీ (అగ్రికల్చర్)లో చేరాను. రెండో సంవత్సరంలో ప్లాంట్ బ్రీడింగ్ పరిచయమైంది. కొత్త వంగడాల గురించి ఇందులో ఉంటుంది. పీజీలో ప్లాంట్ బ్రీడింగ్ చదవాలంటే ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రావాలి. అందుకే పట్టుదలగా చదివాను. ఫస్ట్ ర్యాంక్ సాధించాను. ఎమ్మెస్సీలో ప్లాంట్ బ్రీడింగ్ స్పెషలైజేషన్ చేశాను. సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ రీసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది. ధార్వాడ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో చేరాను. పొద్దుతిరుగుడు పంటలో పేరెంటల్ లైన్స్ (ఆడ, మగ) సాగు మీద పరిశోధన చేశాను. మూడేళ్లలోనే పీహెచ్‌డీ పట్టా సాధించాను.

### వరంగల్ కంది

పీహెచ్‌డీ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం వచ్చింది. మూడేళ్ల తర్వాత ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిస్ట్ కొలువు వరించింది. నన్ను ప్రత్యేక బాధ్యతలతో వరంగల్‌లోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు పంపారు. అప్పట్లో ఇంత నీటి లభ్యత లేదు. ఆరుతడి పంటలే ఎక్కువ. కంది చేలు వైరస్‌ను తట్టుకోలేకపోయేవి. తక్కువ దిగుబడి పంటలనే రైతులు సాగు చేసేవారు. అధిక రాబడినిచ్చే, వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్తరకం వంగడాలపై అక్కడ పరిశోధన జరిగేది. నేనూ భాగస్వామిని అయ్యాను. డబ్ల్యూఆర్‌జీఈ93, డబ్ల్యూఆర్‌జీఈ97, డబ్ల్యూఆర్‌జీ255 వంగడాలను అభివృద్ధి చేశాం. తెలంగాణ రైతులు అత్యధికంగా సాగు చేస్తున్నది ఈ కంది వంగడాలనే. ఆపైన కరీంనగర్‌లోని మొక్కజొన్న పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యాను. ఇక్కడ ఎండు తెగులును తట్టుకునే హైబ్రిడ్ మొక్కజొన్న కేఎన్‌ఎంహెచ్4010131, యాసంగిలో తక్కువ కాలంలో దిగుబడి నిచ్చే కేఎన్‌ఎంహెచ్ 4010141 పేరెంటల్ లైన్స్‌ని అభివృద్ధి చేశాం.

### నెంబర్ వన్ సీడ్

పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో అసోసియేట్ బ్రీడర్‌గా వరి వంగడాలపై పరిశోధన చేశాను. ఉల్లికోడు పురుగు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారంగా తక్కువ వ్యయంతో, అధిక లాభాలిచ్చేలా కొత్త వంగడాల రూపకల్పనకు పూనుకున్నది మా బృందం. రెండేళ్లు కష్టపడి 'ప్రద్యుమ్న' రకం తయారు చేశాం. ఇది తక్కువ కాల పరిమితిలో మంచి దిగుబడిని ఇస్తుంది. వానకాలం, యాసంగి పంటగా వేసుకోవచ్చు. ఉల్లికోడును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 'బతుకమ్మ' రకం వరి వంగడాన్నీ మేమే అభివృద్ధి చేశాం. సన్న వడ్లలో 'జేజీఎల్ 24423' రకం వంగడాన్ని అభివృద్ధి చేశాం. ఈ రకం వరిని సాగుచేస్తే మొక్క పడిపోదు. గింజ రాలిపోదు. సన్న వడ్లలో అధిక దిగుబడినిచ్చే 'కేఎన్‌ఎం1638' వంగడాన్నీ అభివృద్ధి చేశాం. మన రైతుల ప్రాధాన్యం ఈ వరి వంగడాలే. తెలంగాణలో సాగు అవుతున్న వరిలో కేఎన్‌ఎం1638, జేజేఎల్24423లే ఎక్కువ.

### బ్రీడ్ లీడర్

అయిదేళ్ల క్రితం.. నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు సీనియర్ సైంటిస్ట్‌గా బదిలీ అయ్యాను. ఇక్కడ ఆగ్రో ఫారెస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నాను. ట్కట్కప్లై ఉడ్ పరిశ్రమ దేశంలో శరవేగంగా ఎదుగుతున్నది. ఆ కంపెనీలకు కావాల్సిన చెక్క మన దగ్గర అందుబాటులో లేదు. మన వేప ఉద్యాన సాగుకు అనువైంది కాదు. కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడి తగ్గుతుంది. కొమ్మలు కత్తిరించడం రైతుకు సమస్యే. వీటిని అధిగమించేందుకు మలబార్ వేపతో ఎన్‌టీపీఎంబీ01 అనే మ్యూటెంట్ (ఉత్పరివర్తనం చెందించిన) వేపను అభివృద్ధి చేశాను. ఈ వేపచెట్టు నిలువుగా పెరుగుతుంది.

కొమ్మలు వాటంతట అవే రాలిపోతాయి. తెలంగాణలో ఉద్యాన పంటలు పెరుగుతున్నాయి. టమాట, వంగ లాంటి మొక్కల పెంపకానికి ఊతంగా నిలువు కర్రల సాయం అవసరం అవుతుంది. ఇప్పటి వరకు మన రైతులకు ఈ సమస్యపై అవగాహన లేదు. భవిష్యత్ అవసరాల కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన పద్దెనిమిది వెదురు జాతులను నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పెంచుతున్నాం. ఉద్యాన పంటల సాగులో వీటి ఉపయోగాన్ని అధ్యయనం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాల కోసం టిష్యూ కల్చర్ ద్వారా కొత్తరకం వెదురు మొక్కను అభివృద్ధి చేసే పనిలో ఉన్నాను. తెలంగాణ రైతులకు ఇది మా కానుక.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట



పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా%

తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

### మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథాశ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చు తున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జీ, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.




# గోరింటాకు చేతులు కాళ్లకే కాదు.. ఇప్పుడు వీపు దాకా పాకేసింది!



గోరింటాకు అరచేతిలో పండితే అందం. కాళ్లను చుడితే ముస్తాబు. అదే రవికగా మారిపోతే.. వీపునూ చేతులనూ అలంకరిస్తే.. కొత్త ట్రెండ్! అవును.. ఇప్పుడు బ్లౌజ్ మెహందీ సరికొత్త ట్రెండ్. అతిసాదా అలంకరణ నుంచి నిండైన నగల డిజైన్ల దాకా ఎన్నో రకాలు.. మెహందీ రవికల్లో కనువిందు చేస్తున్నాయి.మెహందీ ఫంక్షన్ ఎంత ఘనంగా చేసుకున్నా, గోరింటాకులో ఎన్ని కొత్త డిజైన్లు ప్రయత్నించినా.. అలంకరించేది కాళ్లకూ, చేతులకేగా! ఎక్కడ చూసినా, ఎన్నేళ్లు గడిచినా ఇంతేనా.. అనుకునే ఆధునిక పెళ్లి కూతుళ్ల కోసం మెహందీ డిజైనర్లు సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చారు. చూడగానే వావ్ అనిపించేలా, కళ్లతో చూస్తే కాదనలేని విధంగా కొంగొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బ్లౌజ్ మెహందీ డిజైన్లు నేటి తరం పెళ్లి కూతుళ్ల బ్యాక్‌లెస్ జాకెట్లకు కొత్త అలంకారం.

**ఎన్నో ఎన్నెన్నో..** మెహందీలో ఉన్నట్టుగానే ఇందులోనూ ఎన్నో రకాల డిజైన్లు అందాలొలికిస్తున్నాయి. విభిన్న మోటిఫ్ ప్రింట్లతో అచ్చం నిజం బ్లౌజ్‌లా కనిపించేలా, వెనక బటన్లు, అంచువెంట వేసే పూసలు, లేసులను కూడా అచ్చు గుద్దినట్టు ఇందులో చూపిస్తున్నారు కళాకారులు. వీపు మీద టాజిల్స్ వేలాడినట్టు, చిన్ని గంటలు వరుస కట్టినట్టూ కనికట్టు చేస్తున్నారు. ఆడపిల్లలకు వర్క్ బ్లౌజుల మీద ఉండే ఇష్టాన్ని గమనించి గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినట్టు అనిపించే డిజైన్లనూ ఆవిష్కరిస్తున్నారు. పూలు, లతలు, మామిడి పిందెలు, ఏనుగులలాంటి మోటిఫ్‌లను ఇందుకోసం వాడుతున్నారు. వీపు మీద, చేతుల మీద నాజూగ్గా వచ్చే జాలీ వర్క్ ముద్దు గుమ్మలను మరింత ముగ్ధ మనోహరంగా చూపిస్తుంది.

మరింత సునిశితంగా ఉండే నగల డిజైన్లను చేయి తిరిగిన కళాకారులు ఈ బ్లౌజ్ మెహందీలో మెరిపిస్తున్నారు. చీరతో పాటు ఫ్యాషనబుల్ డ్రెస్సుల మీదకీ నప్పేలా మాడ్రన్ జువెలరీ డిజైన్లతోనూ మెహందీని పెడుతున్నారు. బ్యాక్ ఓపెన్ బ్లౌజ్‌ల కోసం పల్లకీ తరహా డిజైన్లు అదుర్స్ అనిపిస్తున్నాయి. చేతులకు ఒకరకంగా, బాడీకి మరోరకంగా వచ్చే డిజైన్లు ఎక్కువ మందికి ఫేవరెట్‌గా ఉంటున్నాయి. బ్యాక్‌లెస్ కాకుండా స్లీవ్‌లెస్ మాత్రమే వేసుకునే వాళ్లకోసం అరచేతిలో మొగ్గ తొడిగిన గోరింటకు మ్యాచింగ్‌గా చేతులకూ డిజైన్‌ను వేస్తున్నారు. ఇవైతే పెళ్లికూతుళ్లకే కాదు, విడిగా ఈవెంట్లకు వేసుకునేందుకూ నప్పుతాయి. ఇక నుంచీ అరచేత మాత్రమే కాదు అందాల వీపుమీదా గోరింట మొగ్గ తొడుగుతుందన్న మాట!

# ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!







ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మార్ట్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పొన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు..



గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది. పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు, అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ౌ% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్–నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. న్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి.

## హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!

హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.











**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మోగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

సందర్శకులు జంతువులకు ఆహారం అందివ్వడం, వాటిని రెచ్చగొట్టడం లేదా రాళ్లు విసరడం వంటివి చేయరాదు.

అభయారణ్యం లోపల పర్యాటకులు ధూమపానం, మద్యం పానం చేయడం కూడా పూర్తిగా నిషేధం.

సందర్శకులు వారి నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాలి. అభయారణ్యం లోపల ఎల్లవేళలా గైడ్‌ల సూచనలు తప్పక పాటించాలి.

అభయారణ్యం లోపల ఫోటోగ్రఫీ అనుమతిస్తున్నా.. ఫ్లాష్ ఉపయోగించడం మంచిది కాదు. ఫ్లాష్ లేకుండా, జంతువులకు ఇబ్బంది కలిగించకుండా ఎన్ని ఫొటోలైనా తీసుకోవచ్చు.

**అక్కడికి ఎలా చేరుకోవాలి?**

రోడ్డు మార్గంలో ఈ అభయారణ్యానికి చేరుకోవాలంటే మొదట హంపీకి వెళ్లాలి. అక్కడి నుండి 15 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. మరోవైపు హంపీ, హొస్పేట్, బళ్లారి, హుబ్లీ వంటి నగరాల నుండి ట్యాక్సీ లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లొచ్చు. ఒకవేళ మీరు రైలులో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీప రైల్వే స్టేషన్. అక్కడి నుండి 20 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. విమానంలో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీపంలో ఉండే జిందాల్ విజయనగర్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి ట్యాక్సీలో వెళ్లొచ్చు. ఒకవేళ హైదరాబాద్ నుండి మీరు సొంత వాహనంలో వెళ్లాలనుకుంటే మహబూబ్‌నగర్, రాయిచూర్, సింధనూర్ మీదుగా హంపీకి వెళ్లొచ్చు. అది సుమారు 400 కి.మీ దూరం ఉంటుంది.